నగరనిజం

తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562

Email Id : nagaranijam@gmail.com

Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం


సంపుటి : 12 | సంచిక : 338 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 25 మంగళవారం,ఫిబ్రవరి,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad


## పెంజర్ల స్వయంభూ శ్రీ అనంత పద్మనాభ స్వామి పునర్నిర్మాణం

### కార్యక్రమానికి ప్రారంభించిన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్








- **ఆలయ అభివృద్ధి నిర్వాహకులు మాజీ జెడ్పీటీసి శ్యాంసుందర్ రెడ్డి, ఆలయ చైర్మన్ బెజవాడ అనితారెడ్డిలకు స్పీకర్ అభినందనలు**



షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 24 నగర నిజం కొత్తూరు మండలం పెంజర్ల గ్రామ అనంతపద్మనాభ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ బెజవాడ అనిత రెడ్డి, మాజీ జెడ్పీటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ శివారులో పునర్నిర్మించిన 800 ఏళ్ల నాటి స్వయంభు శ్రీ అనంతపద్మనాభ స్వామి దేవాలయ ప్రారంభోత్సవ ఆధ్యాత్మిక వేడుకలకు స్పీకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఏఐసీసీ జాతీయ కార్యదర్శి చల్లా వంశీచంద్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తదితర స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్ ప్రకాష్ గౌడ్ ఏఐసీసీ నేత చల్ల వంశీ చంద్ రెడ్డిలకు ఆలయ నిర్వాహకులు మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి, ఆలయ చైర్మన్ బెజవాడ అనితారెడ్డిలు ఘనంగా స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. కేరళలోని అనంత పద్మనాభ స్వామి ప్రముఖ ఆలయం తర్వాత వికారాబాద్ లో అంతటి పుణ్యస్థలం ఉందని ఇప్పుడు 800 ఏళ్ల నాటి స్వయంభు శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయం ఇక్కడ వెలవడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. దేశంలో ఈ మూడు ప్రాంతాలు స్వయంభూ ఆధ్యాత్మిక ప్రఖ్యాతిని గాంచుతాయని ఆయన అన్నారు. ఎంతో గొప్ప విశేషం కలిగి భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్న ఈ ప్రాంతం భవిష్యత్తులో ఎంతో ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా విరసిల్లుతుందని అన్నారు. ఒకప్పుడు అడవి ప్రాంతంగా ఉండే ఈ ప్రాంతంలో 800 ఏళ్ల స్వయంభు అనంత పద్మనాభ స్వామి ఆలయం ఉండడం దాని మహిమాన్వితమైన విశేషతను గుర్తించి మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, బెజవాడ అనిత రెడ్డిలు ఆలయాన్ని గొప్పగా అభివృద్ధి చేయడం అభినందనీయమని ప్రశంసించారు. ప్రభుత్వం ద్వారా పింజెర్ల ఆలయానికి ప్రత్యేక నిధులు కేటాయించి ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రభుత్వం ద్వారా మాట్లాడి ఆదేశాలు జారీ చేయిస్తానని చెప్పారు. వికారాబాద్ లో ఉన్న శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయం శుక్రవారం శనివారం ఆదివారం ఈ మూడు రోజుల్లో 30 వేల మందికి పైగా ప్రతిరోజు దర్శనం చేసుకుంటారని అన్నారు. అదేవిధంగా పెంజర్ల శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయానికి కూడా అంత భక్తుల తాకిడి భవిష్యత్తులో ఉంటుందని స్పీకర్ అన్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో స్వామి చల్లని కరుణా కటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా పడి రైతులకు పంటలకు మంచి జరగాలని స్వామిని వేడుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ స్వయంభు శ్రీ అనంత పద్మనాభ స్వామి 800 ఏళ్ల నాటి ఆలయం ఇంత వైభవోపేతంగా తీర్చిదిద్దినందుకు నిర్వాహకులు బెజవాడ అనితారెడ్డి మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డిలను ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వం ద్వారా తన వంతు సహకారం ఈ ఆలయానికి ఎల్లవేళలా ఉంటుందని వీర్రపల్లి శంకర్ అన్నారు. అభివృద్ధి కోసం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కూడా ప్రభుత్వంతో మాట్లాడతానని హామీ ఇవ్వడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాంతంలో అనేక ఆధ్యాత్మిక క్షేత్రాలు ఉన్నాయని ఈ నియోజకవర్గ ఎల్లప్పుడు భక్తి మార్గంలో ప్రజలు నడిచే విధంగా మరింత ఆధ్యాత్మిక శక్తి రావాలని ఆయన స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ జాతీయ కార్యదర్శి చల్లా వంశీచంద్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కేశంపేట్ మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిడి జనార్ధన్ రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి, కొత్తూరు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జె సుదర్శన్ గౌడ్, కొత్తూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, నందిగామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహ యాదవ్, కౌన్సిలర్ హేమా దేవేందర్, మాజీ సర్పంచులు మామిడి సిద్ధార్థ రెడ్డి, ఆంబటి ప్రభాకర్, కాట్న రాజు, కొమ్ము కృష్ణ, రజినిత వీరేందర్ గౌడ్, రాజు నాయక్, మాజీ వైస్ ఎంపీపీ మంజుల తులసిరా నాయక్, మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి రమేష్, ఆలయ కమిటీ సభ్యులు మామిడి దామోదర్ రెడ్డి, కుమ్మరి పోచయ్య, నందిగామ సుధాకర్, మాజీ ఎంపీటీసీలు దేశాల అంజమ్మ, రవీందర్ రెడ్డి, కుమారస్వామి గౌడ్, చంద్రపాల్ రెడ్డి, నవపేట్ రవీందర్ గౌడ్, నాయకులు మామిడి విక్రం రెడ్డి, పసుల బుచ్చయ్య, బుగ్గ శ్రావణ్, మంకాల శ్రీశైలం, ఆవుల శివశంకర్, గుండాల వేణుగోపాల్, లింగారం సురేష్ గౌడ్, జాలగూడెం రాజు, పసుల పాండు, టీచర్ పాండు, వెంకట్ చారి, బి సతీష్ గౌడ్, గొల్లపల్లి రాజు, శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీలు మాజీ జెడ్పిటిసిలు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.







## ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ముస్సోరిలోని నేషనల్ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ అకాడమిలో వివిధ దేశాల సివిల్ సర్వీస్ అధికారులకు అతిధి ఉపన్యాసం



- **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ బ్యూరో/ నగర నిజం: కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని నేషనల్ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో సౌత్ ఈస్ట్ ఆసియా మరియు ఇండియన్ ఓసియన్ రీజన్ కు సంబంధించిన దేశాల యొక్క సివిల్ సర్వెంట్స్ కు స్థానిక పాలనలో సామర్థ్యాల పెంపు అనే అంశంపై శిక్షణను ను ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ముస్సోరీలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ప్రత్యేక అతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను ఆహ్వానించి స్థానిక పాలన లో సమర్థ్యాల పెంపుపై వివిధ దేశాల సివిల్ సర్వెంట్లకు అతిధి ఉపన్యాసం ను ఇప్పించడం జరిగింది. ఈ సంధ్భంగా మెదక్ జిల్లా కలెక్టర్ మన రాష్ట్రంలో అమలవుతున్న స్థానిక పాలన పై సుదీర్ఘంగా తన అనుభవాలను పంచుకోవడం జరిగిందన్నారు. ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు.వాళ్లందరికీ కొన్ని విలువైన సలహాలు సూచనలు చేయడం జరిగిందని తెలిపారు.గత సంవత్సరం కూడా జిల్లా కలెక్టర్ బంగ్లాదేశ్ స్థాయి సివిల్ సర్వీస్ అధికారులకు ఢిల్లీ లోమరియు ట్రైనీ సివిల్ సర్వీసు అధికారులు కు ముస్సోరి ఐఏఎస్ అకాడమీ లో అతిథి ఉపన్యాసం ఇస్తూ తన అనుభవాలను పంచుకోవడం జరిగిందని తెలిపారు.

## శివరాత్రి వేడుకలకు ముస్తాబవుతున్న పెద్ద షాపూర్ శివాలయం

- **ఏర్పాట్లను పరిశీలించిన ఆలయ కమిటీ నేత చెక్కల ఎల్లయ్య ముదిరాజ్**





రాజేంద్రనగర్, ఫిబ్రవరి 24(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ లోని ప్రముఖ శివాలయం శివరాత్రి బ్రహ్మోత్సవాల కోసం ముస్తాబవుతోంది. ఫిబ్రవరి 26న జరగనున్న శివరాత్రి వేడుకల కోసం ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. మరోవైపు నాలుగు రోజులపాటు కొనసాగనున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం నాడు ఆలయ ప్రాంగణంలో హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిబ్రవరి 26న మహాశివరాత్రి వేడుక నేపథ్యంలో పెద్ద షాపూర్ లోని ప్రముఖ శివాలయాన్ని అందంగా ముస్తాబు చేస్తున్నారు. ఈ మేరకు ఆలయ కమిటీ నేత చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, పెద్ద షాపూర్ మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ తదితరు ఆలయ కమిటీ నేతలు, పుర ప్రముఖులు సోమవారం నాడు శివాలయంలో ఏర్పాట్లను పరిశీలించారు. శివరాత్రి వేడుకలకు భక్తులు భారీగా తరలి రానున్న నేపథ్యంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ ప్రకటించారు. నాలుగు రోజులపాటు కొనసాగనున్న వేడుకల నేపథ్యంలో హోమంతో వేడుకలను ప్రారంభిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. శుభరాత్రి పర్వదినం రోజున భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ వెల్లడించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ కోసం కావాల్సినవి పత్రాలు




ప్రభుత్వం అందించే సీఎం రిలీఫ్ ఫండ్ కోసం ఏయే సర్టిఫికెట్లు కావాలో చాలా మందికి తెలియదు. దీనికోసం ఫైనల్ బిల్స్, ఎసెన్షియల్ సర్టిఫికెట్, ఎమర్జెన్సీ సర్టిఫికెట్, హాస్పిటల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ జిరాక్స్, డిశ్చార్జ్ సమ్మరీ, ఇన్ పేషెంట్ బిల్, సీఎం రిలీఫ్ ఫండ్ అప్లికేషన్, ఆధార్ కార్డుబ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ రేషన్ కార్డు జిరాక్స్, రెండు ఫొటోలు కావాలి. వీటిని స్థానిక ఎమ్మెల్యేకు అందించాలి.

## నర్కూడ లో మిస్టరీగా మారిన సుదర్శన్ కుటుంబం అదృశ్యం మొబైల్ ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి ఉండడంతో జాడ కనిపెట్టడానికి చెమటోడుస్తున్న పోలీసులు

- **అప్పుల బాధతోనే సుదర్శన్ కుటుంబం ఊరు విడిచి వెళ్లిపోయి ఉంటారనే అనుమానాలు**





రాజేంద్రనగర్, ఫిబ్రవరి 24(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని నర్కూడ లో దిద్యాల సుదర్శన్ కుటుంబం అదృశ్యం ఇంకా మిస్టరీ గానే మారింది. ఉన్నట్లుండి కుటుంబం మొత్తం అదృశ్యం కావడం.... వారి మొబైల్ ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి ఉండడం అనేక అనుమానాలకు తావిస్తోంది. మరోవైపు చేసిన అప్పులు తీర్చలేకనే సుదర్శన్ తన భార్యా పిల్లలతో ఊరు విడిచి వెళ్లిపోయినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు సాగిస్తున్నట్లు శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం లోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన దిద్యాల సుదర్శన్ తేజస్విని దంపతులకు జయవర్ధన్ (12), ఆదిత్య వర్ధన్ (10) అనే ఇద్దరు సంతానం ఉన్నారు. అయితే సొంత గ్రామాన్ని వదిలిపెట్టి మూడేళ్ల క్రితం శంషాబాద్ మండలానికి వలస వచ్చిన సుదర్శన్ దంపతులు నర్కూడ లో అద్దె గదిలో నివాసం ఉంటున్నారు. అయితే ఏం జరిగిందో ఏమో తెలియదు గానీ గత మూడు రోజుల క్రితం సుదర్శన్ తో పాటు అతని భార్య తేజస్విని (36), కుమారులు జయవర్ధన్ (12), ఆదిత్య వర్ధన్ (10) చెప్పా పెట్టకుండా ఊరు విడిచి వెళ్ళిపోయారు. అయితే వీరి మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉండడంతో కుటుంబ సభ్యులకు అనుమానం వచ్చి శంషాబాద్ మండలంలోని నర్కూడ కు వచ్చి వెతికారు. అయితే ఇంట్లో లేకపోవడం, పైగా మొబైల్ ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి ఉండడంతో సుదర్శన్ కుటుంబ సభ్యులు శంషాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే సుదర్శన్ కుటుంబం అదృశ్యానికి ఆర్థిక లావాదేవీలే ప్రధాన కారణంగా తెలుస్తోంది. తరచూ ఊర్లను మార్చే సుదర్శన్.... అక్కడ అందరితో కలివిడిగా తిరుగుతూ స్నేహం చేసుకోవడం అలవాటు. ఈ పరిచయాలను ఆసరాగా చేసుకొని అందిన కాడికి అప్పులు చేయడం అలవాటుగా మార్చుకున్నట్లు తెలుస్తోంది. అయితే చేసిన అప్పులు తీర్చలేక ముఖం చాటేయడం సుదర్శన్ కు అలవాటుగా మారినట్లు చెబుతున్నారు. ఈ క్రమంలోనే శంషాబాద్ మండలం లోని నర్కూడ లో సైతం పరిచయస్తుల వద్ద అప్పులు చేసినట్లు తెలిసింది.

- **ఇంటి ఓనర్ వద్ద మూడు లక్షలు అప్పు....?**

అప్పులు చేయడం అలవాటుగా మార్చుకున్న సుదర్శన్ తాను మూడేళ్లుగా అద్దెకు ఉంటున్న ఇంటి యజమానిని సైతం బురిడీ కొట్టించినట్లు తెలుస్తోంది. ఇంటి యజమానితో స్నేహాన్ని పెంచుకొని అతని వద్ద నుండి దాదాపు 3 లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో చేసిన అప్పులు తీర్చే మార్గం లేక భార్య పిల్లలతో ఇంటి నుండి వెళ్లిపోయినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

- **ఫోన్లు స్విఛాఫ్**

శంషాబాద్ మండలం లోని నర్కూడ గ్రామం నుండి కనిపించకుండా అదృశ్యమైన దిద్యాల సుదర్శన్ కుటుంబం లోని అందరి మొబైల్ ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి ఉన్నాయని శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి తెలిపారు. మొబైల్ ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి ఉండడంతో వారి లొకేషన్ ట్రేస్ చేయడం కష్టంగా మారిందని చెప్పారు. మరోవైపు సుదర్శన్ కుటుంబం అదృశ్యానికి గల కారణాలు ఏమిటి అన్నది వివిధ కోణాల్లో విచారణ జరుపుతున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి ప్రకటించారు. త్వరలోనే సుదర్శన్ కుటుంబం ఆచూకీ కనుక్కుంటామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఐ

## ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- **నారాయణపేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్**



నారాయణపేట,ఫిబ్రవరి 24, ( నగర నిజం ): ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 08 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సీఐ, ఎస్సై లకు సూచించారు. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని, ఏలాంటి ఆవేశాలకు లోనుకారదు అని ఫిర్యాదుదారులకు ఎస్పీ గారు సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ గారు కోరారు.

# పట్టభద్రుల,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

- ఎమ్మెల్సీ పోలింగ్ విధుల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి
- పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, తహసీల్దార్ లకు శిక్షణా కార్యక్రమం
- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ బ్యూరో/ నగర నిజం ఫిబ్రవరి 24 శాసనమండలి ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని, అందుకు సంబంధించిన పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ పేర్కొన్నారు.సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ విధానంపై ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు, తహసీల్దార్ లకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలోని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలను నిర్వహించాలన్నారు. ఓటింగ్ గోప్యతను ఖచ్చితంగా అమలయ్యేలా చూడాలని, ఎన్నికల రోజు ముందు (ఈ నెల 26న) ఉదయం 09 గంటలకు జిల్లలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి సకాలంలో చేరుకొని, తమకు కేటాయించిన ఎన్నికల సామగ్రిని సరిచూసుకొని, ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు. ఎన్నికల సంఘం గుర్తించిన 14 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకదానిని ఓటరు ఓటు వేయడానికి తమ వెంట తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. ఈ గుర్తింపు కార్డులలోని చివరి 4 అంకెలను సంబంధిత ఫార్మ్ లలో అధికారులు నమోదు చేయాలన్నారు. మొదటగా ఓటరు పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించగానే ఓటరు వివరాలను సరిపోల్చి, ఎడమ చేతి చూపుడు వేలుకు సిరాను పూయాలన్నారు. అందులు, ఆసక్తులు ఓటర్లకు సంబంధించి.. 18 సంవత్సరాలు నిండిన వారిని సహాయకులుగా ఓటు వేయడానికి అనుమతించాలన్నారు. వీరికి సాధారణానికి భిన్నంగా కుడి చేతి చూపుడు వేలుకి సిరాను రాయలన్నారు. వీరి నుంచి సంబంధిత ధృవీకరణను తీసుకోవాలన్నారు. ఎన్నికలు ప్రారంభం కాగానే ప్రతి రెండు గంటలకోసారి నమోదైన ఓటింగ్ వివరాలను పైఅధికారులకు అందజేయాలన్నారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన వెంటనే సామగ్రిని జాగ్రత్తగా నిర్దేశిత ప్రదేశాలకు చేర్చాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో తమ ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించి, ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరిస్తూ పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ ఏజెంట్ లను ఫార్మ్ 10 ద్వారా పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించాలని, ఫార్మ్ 16, పేపర్ సీల్ అకౌంట్, పీఓ డైరీలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని, బ్యాలెట్ బాక్స్ సీలింగ్ అనేది అత్యంత ప్రాధాన్యమైందని, సీలింగ్ విధానాన్ని కట్టుదిట్టంగా నిర్వహించాలన్నారు. వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పర్యవేక్షిస్తామని వెల్లడించారు. పీఓ ఇచ్చిన వాయిలెట్ పెన్ కాకుండా ఇతర రంగుల పెన్నులు వాడితే బ్యాలెట్ చెల్లుబాటు కాదని కలెక్టర్ స్పష్టం చేశారు.అంతకుముందు ఎన్నికలకు ముందు, పోలింగ్ సమయంలో, పోల్ తర్వాత నిర్వహించవలసిన విధులపై అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. పోలింగ్ ప్రక్రియకు వినియోగించే బ్యాలెట్ బాక్సులు, అన్ని రకాల ఫార్మ్ లతో పాటు నమూనా ఓటింగ్ ప్రక్రియను వివరించి, వారిచే సాధన చేయించి, అవగాహన కల్పించారు.అనంతరం అధికారుల సందేహాలను మాస్టర్ ట్రైనర్ తూప్రాన్ ఆర్డీవో జయ చంద్ర రెడ్డి నివృత్తి చేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా సైన్సు అధికారి రాజిరెడ్డి , నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, తహసీల్దార్ లు, ఎన్నికల విభాగం సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి సురేందర్ అధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి సందర్బంగా క్రికెట్ టోర్నమెంట్



మొయినాబాద్,24(నగర నిజం): దేశాభివృద్ధిలో యువకులు, విద్యార్థులు భాగస్వాములు కావాల్సిన అవసరముందని మేడిపల్లి గ్రామ సీనియర్ నాయకుడు సామాజిక సేవా కార్యకర్త కొత్తపల్లి సురేందర్ పేర్కొన్నారు. మండలంలోని మేడిపల్లి గ్రామంలో కొత్తపల్లి సురేందర్ అధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకుని మూడు రోజుల పాటు ' నిర్వహించిన క్రికెట్ టోర్ని అదివారం ముగిసింది. ఈ ముగిం పు కార్యక్రమంలో సురేందర్ పాల్గోని మొదటిస్థానంలో విజేతగా నిలిచిన జట్టుకు తన సొంతడబ్బులతో బహుమతులు, షీల్డులను ప్రధానం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధిలో యువకులు, విద్యార్థులు భాగస్వాములు కావాల్సిన అవసరముందని చెప్పారు. యువత ఆసక్తి ఉన్న అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని సూచించారు. క్రీడల్లో గెలుపోటములు సమానం గా తీసుకోవాలని తెలిపారు. క్రీడల పోటీలు నిర్వహించడం ద్వారా మంచి స్నేహపూర్వక వాతవరణం పెరుగుతుందని అందుకోసమే పోటీలను తన సొంత నిధులతో ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. గ్రామానికి సేవా చేయడానికి తన వంతు కృషి చేస్తానని భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. మండలంలో మేడిపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని గ్రామస్థులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నవీన్ తో పాటు గ్రామస్థులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# పెచ్చులు ఊడుతున్న ఊట్కూరు తాసిల్దార్ కార్యాలయం



నారాయణపేట,ఫిబ్రవరి 24 (నగరనిజం):నారాయణపేట జిల్లాలోని ఊట్కూరు మండల కేంద్రంలో గల ప్రభుత్వ తాసిల్దార్ కార్యాలయంలో గదులలో సిమెంట్ పెచ్చులు ఊడుతున్నాయి. ఈ సిమెంటు పెచ్చులు ఊడుతున్న దృశ్యాలను చూసి కార్యాలయానికి వచ్చే భయపడుతున్నారు. జిల్లా స్థాయి అధికారులు స్పందించి ఊట్కూరు మండల తాసిల్దార్ కార్యాలయం మరమత్తు పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఉట్కూరు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అఖిలపక్ష నాయకులు ప్రభుత్వ జిల్లా స్థాయి అధికారులను కోరుతున్నారు.

# తెలంగాణ విభజన హామీలు గాలికి వదిలేసిన కేంద్రబడ్జెట్

**రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్**



నారాయణపేట ఫిబ్రవరి 24, (నగర నిజం): బయ్యారాం ఉక్కు పరిశ్రమ,ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ తదితర కేంద్రం ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఎ ఒక్కటికూడ నేరవేర్చెందుకు ఈ బడ్జెట్ లో ప్రస్తావించలేదని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కార్యదర్శి టి సాగర్ విమర్శించారు.సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన్‌లో సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం జిల్లా కమీటీ ల అద్వర్యంలో గోపాల్ అధక్షతన జరిగిన జిల్లా సదస్సుకు ఆయన మఖ్యవక్తగా హాజరై మాట్లాడారు వ్యవసాయ రంగంలో సబ్సీడీల తగ్గింపు, జాతీయ గ్రామీణ ఉపాధికి సరిపడు నిధులు కేటాయించపోవడం దారుణనన్నారు అకలిలో 105 వ దేశం,సెంద్రీయ పంటలకు వెళ్లితే పంటకు దిగుబడి తగ్గుతీంది నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత దేశవ్యాప్తంగా 1 లక్షమంది ఆత్మ హత్యల జరిగింది.వ్యవసాయ పరిశోధనను ప్రైవేట్ వారికి అపోజెప్పేబ్దుకు నిర్ణయించినరు,ఉపాధి హామీ పథకం కు అరకొర నిధులు 86 వేల కోట్లు కేటాయించారు కనీశం 3 లక్షల కోట్లు కేటాయించారు .బడా పారిశ్రామిక వేతలకు 22 శతం పన్ను ఉద్యోగస్తులకు మాత్రం 30 శతం పన్ను వేస్తున్నారు,దేశం 1శాతం మంది జనబా ఉన్నా సంపన్నులకు 40 శాతం సంపద కేంద్రీకరించబడిందన్నారు. బీమా కాంపెనీలకు 25 శాతం పంటల భీమ డబ్బులు వెల్తున్నది అని విమర్శించారు .22 మంది నుండి 200 మంది ట్రిలియన్లయ్యరు తప్ప దేశంలోపేదరికంనిర్మూలించబడలేదన్నారు. 18 శాతం ముడి చమురు తగ్గిన పెట్రోల్‌డిజిల్ ధరలు తగ్గడం లేదు,మిర్చి రేటు క్వింటాల్ కు 50 వేల నండి 15 వేలకు పడిపోయింది.పత్తి,ధరాలు తగ్గాయి.ఏయేన ధరల స్థిరనీజరన నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉన్నదన్నారు. పప్పులు నునేలు విదేశాలనుండి దిగుమతి అవుతున్నాయి.14 రకలా చౌక ధర దుకాణాల ద్వార అందివ్వాలి అని అన్నారు .కార్మిక కనీశ వేతనం,ఉద్యోగ వద్రత,ప్రమద భీమ సౌకార్యాల గురించి పట్టించుకోలేదన్నారు. ఈ సదాస్సు లో సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రాం,రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అశోక్ అంజిలయ్య గౌడ్ పాల్గోని మాట్లాడారు. ప్రజా సంఘల నాయకులు గోవింద్ రాజ్, దస్తప్ప, శివకుమార్, అశోక్, బొమ్మన్‌పాడ్ బలరాం, మహమ్మద్ అలీ,నరహరి, పవన్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# తపోవన్ హైస్కూల్లో వార్షికోత్సవ వేడుకలు

- విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారం నేర్పించే బాధ్యత ఉపాధ్యాయులది
- ప్రధాన వ్యక్తగా పాల్గొన్న ఆర్ఎస్ఎస్ పాలమూరు విభాగ్ ధర్మ జాగరణ ప్రముఖ్ మాలే లక్ష్మీకాంత్





ఫిబ్రవరి 24,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండల కేంద్రంలోని తపోవన్ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకల్లు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా పాల్గొన్న ఆర్ఎస్ఎస్ పాలమూరు విభాగ్ ధర్మ జాగరణ ప్రముఖ్ మాలే లక్ష్మీకాంత్ మాట్లాడుతూ మీ పిల్లలకు నచ్చిన వస్తువులు ఇవ్వకుంటే కాసేపు ఏడుస్తారు కానీ సంస్కారం అందించకుంటే జీవితాంతం వాళ్లు బాధపడతారు.కావున నేటి తరం విద్యార్థులకు ప్రస్తుత సమాజ పరిస్థితులలో చదువుతో పాటు సంస్కారం అందించాల్సిన భాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులందరి పైన ఉంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వర్కుటి నిరంజన్ రెడ్డి,ట్రస్మా స్టేట్ సెక్రటరీ కొండా శ్రీనివాస్ రెడ్డి,దేవరకద్ర సింగిల్ విండో ఛైర్మెన్ నరేందర్ రెడ్డి,పాఠశాల డైరెక్టర్స్ గోవర్ధన్ ఆచారి, రమేష్ చారి,రంగనాయకులు మరియు వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ సర్కిల్‌లో ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలాలు

- 45000 లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ జీహెచ్ఎంసీ బిల్ కలెక్టర్ మధు, సహచరుడు రమేష్
- ఫ్యాక్టరీ టాక్స్ చెల్లింపు విషయంలో లక్ష రూపాయలు డిమాండ్ చేసిన బిల్ కలెక్టర్ మధు
- ఏసీబీ అధికారులను ఆశ్రయించిన బాధితుడు
- వలవేసి నిందితుల పాట కట్టించిన ఏసీబీ అధికారులు



రాజేంద్రనగర్, ఫిబ్రవరి 24(నగరనిజంప్రతినిధి): రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ సర్కిల్ పరిధిలో ఓ భారీ అవినీతి తిమింగలం ఏసీబీ అధికారులకు చిక్కింది. 45000 లంచం తీసుకుంటూ జీహెచ్ఎంసీ సర్కిల్ బిల్ కలెక్టర్ మద్దుతో పాటు అతని సహచరుడు రమేష్ ఇద్దరూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుపడ్డారు. కలకలం రేపిన ఈ ఘటన సోమవారం నాడు చోటుచేసుకుంది. ఏసీబీ అధికారుల కథనం ప్రకారం.... రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ సర్కిల్ పరిధి లోని ఓ ఫ్యాక్టరీ కి సంబంధించి టాక్స్ చెల్లింపు విషయంలో బిల్ కలెక్టర్ మధు లక్ష రూపాయలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఈ నేపథ్యంలో 45 వేలు లంచం ఇవ్వడానికి బాధితుడు ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఈ మేరకు ఒప్పందం మేరకు లంచం డబ్బులను తన సహచరుడైన రమేష్ కు ఇవ్వాలని మధు సూచించాడు. ఈ నేపథ్యంలో సోమవారం నాడు బిల్ కలెక్టర్ మధు సూచన ప్రకారం అతని సహచరుడైన రమేష్ బాధితుడి నుండి 45000 లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వలవేసి పట్టుకున్నారు. రమేష్ తో పాటు బిల్ కలెక్టర్ మధును సైతం ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుండి 45000 లంచం డబ్బులు రికవరీ చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఏసీబీ అధికారులు ప్రకటించారు. నిందితులు ఇద్దరినీ ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. ఎవరైనా లంచం అడిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1064 లేదా 9440446106 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ఏసీబీ అధికారులు ప్రజలకు సూచించారు.

# పారిశ్రామిక పార్కులో భూములు కేటాయించిన రైతులకు నష్టపరిహారం

- రైతులకు చెక్కులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 నగరనిజం : వికారాబాద్ జిల్లాలో పారిశ్రామిక పార్కులో భూములను కేటాయించిన రైతులకు నష్టపరిహార చెక్కులను అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో కొడంగల్ నియోజకవర్గం, దుద్యాల మండలం, హకీంపేట కు సంబంధించిన రైతులకు నష్ట పరిహార చెక్కులను తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ తో కలిసి జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... భూములు కోల్పోయిన రైతులు ప్రభుత్వం అందజేసిన నష్టపరిహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నష్టపరిహారం పొందిన రైతులు తమ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఇట్టి డబ్బులను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.దుద్యాల మండలం, హకీంపేటలో 93.16 ఎకరాల భూమిని బహుళార్థసాధక పారిశ్రామిక పార్కుకు 62 మంది రైతులు తమ భూములను కేటాయించేందుకు సమ్మతి తెలుపనైనది. పారిశ్రామిక పార్కు కు భూములను కేటాయించిన రైతులకు నష్టపరిహార చెక్కులను అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, టీజీఐఐసి జోనల్ మేనేజర్ ఓవిటి శారద, అసిస్టెంట్ జాయిన్ మేనేజర్ అజీమా సుల్తానా, గ్రంధాల సంస్థ ఛైర్మన్ రాజేశ్వర్ రెడ్డి,దుద్యాల తహసిల్దార్ కిషన్, హకీంపేట రైతులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై పెట్టిన తప్పుడు కేసులు కొట్టివేయాలి

- జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి
- టిడబ్ల్యూజేఫ్ జిల్లా అధ్యక్షులు లొట్టి శ్రీనివాసులు




నారాయణపేట, ఫిబ్రవరి 24,( నగర నిజం): ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులపై తప్పుడు కేసులు మధు చేయడం జరిగిందని, అట్టి కేసులను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం కొట్టివేయాలని,నారాయణపేట జిల్లాలో మీడియాలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు వెంటనే ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర యూనియన్ ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జర్నలిస్టులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకులు జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్ సిక్త పట్నాయక్ కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు లొట్టి శ్రీను మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల సమస్యలపై స్పందించి వెంటనే సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు! రాష్ట్రంలో జర్నలిస్టులపై జరిగిన దాడులపై దాడులను అరికట్టాలని , ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా వెంటనే ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని అన్నారు. మహిళా జర్నలిస్టులకు పనిచేసే కార్యాలయాల నుంచి ఇంటి వరకు రాత్రిపూట రవాణా సదుపాయం కల్పించాలని విన్నవించారు. అలాగే ఇతర రాష్ట్రాల మాదిరిగా జర్నలిస్టులకు పెన్షన్ విధానం కూడా అమలు చేయాలని తెలిపారు.అక్రిడిటెషన్ కార్డులు, హెల్త్ కార్డులు జారీ చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి టి. మాధవ్, జాతీయ కౌన్సిల్ సభ్యులు యాదయ్య, స్టేట్ కౌన్సిల్ సభ్యులు నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు నర్సింలు, కోశాధికారి లింగం, టిబిజెఏ జిల్లా అధ్యక్షులు ఎజాజ్ సోఫీ, మోహన్ రాజ్, శివ, ఇమామ్, బాల్ రాజ్, కేవీ. నరసింహ, వి. శ్రీనివాసులు, ఏ. ఆంజనేయులు, వై. నర్సింలు, ఆనంద్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- ప్రజావాణి కి 109 ఫిర్యాదులు
- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 నగర నిజం : వికారాబాద్ జిల్లాలో ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజా వాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 109 పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలు,ఆసరా పెన్షన్లు , ఇరిగేషన్ , భూ సర్వే ఇతర సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించారు. ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్తానిక సమస్తలు ) సుదీర్, ఆర్ డి ఓ వాసు చంద్ర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్రలో అంబత్రాయ క్షేత్ర పీఠాధిపతులకు ఘనంగా స్వాగతం

- శ్రీరామ పూజ స్టోర్ ను ప్రారంభించిన అంబత్రయ క్షేత్ర పీఠాధిపతులు




ఫిబ్రవరి 24 (నగర నిజం ప్రతినిధి): మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండల కేంద్రంలోని శ్రీ వీరప్పయ్య షాపింగ్ కాంప్లెక్స్ నందు శ్రీ రామ పూజ స్టోర్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి హాజరైనారు.ఈ సందర్భంగా కౌకుంట్ల మండలానికి చెందిన నీలి మహేష్,పుట్టపల్లి గ్రామానికి చెందిన బీచ్పల్లి మహేష్ ఆధ్వర్యంలో సోమవారం శ్రీరామ పూజ స్టోర్ షాప్ ను పరాశ్రీ స్వామి ప్రారంభించారు.పూజ అనంతరం స్వామివారికి ఘనంగా శాలువాతో సత్కరించారు.పలువురు స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో కౌకుంట్ల దేవరకద్ర మండల ప్రజలు నాయకులు మహిళలు మరియు చెన్నకేశవ స్వామి భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మరికల్‌లో శ్రీశ్రీశ్రీ మైసమ్మ దేవత బోనాల ఊరేగింపు



**నారాయణపేట,ఫిబ్రవరి 24( నగర నిజం): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ మైసమ్మ దేవత విగ్రహ ప్రతిష్టాపన లో కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం దళిత వాడ కాలనీ ప్రజల మహిళల వారి ఆధ్వర్యంలో బోనాలతో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.**

# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కి ఘన స్వాగతం శాలువాతో సన్మానించిన మాజీ ఎంపీపీ యం శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జె గోవర్ధన్ గౌడ్,




షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 24 నగర నిజం కొత్తూరు మండలం పరిధిలోని పెంజర్ల గ్రామంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, 80 ఏళ్ల నాటి స్వయంభు శ్రీ అనంత పద్మనాభస్వామి ఆలయ పునర్నిర్మాణం సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, శాల్వలతో ఘనంగా సన్మానించిన నందిగామ మండల మాజీ ఎంపీపీ యం శివశంకర్ గౌడ్, మరియు కొత్తూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జె గోవర్ధన్ గౌడ్, ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నందిగామ, కొత్తూరు ఉమ్మడి మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# చేగూర్ గ్రామంలో టీ పార్క్ ప్రారంభించిన మాజీ ఎంపీపీ యం శివ శంకర్ గౌడ్




షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 24 నగర నిజం నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామానికి చెందిన మొగిలిగిద్ద సురేష్ గౌడ్ గారి నూతనంగా ఏర్పాటు చేసిన టీ పార్క్ ప్రారంభించిన కొత్తూరు మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, ఎంపీపీ ఏం శివ శంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ రజినిత వీరేందర్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు శాల్వలతో ఘనంగా సన్మానించిన ప్రొప్రైటర్ మొగిలిగిద్ద సురేష్ గౌడ్, సన్మానించారు . ఈ కార్యక్రమంలో వెంకమ్మ గూడ మాజీ సర్పంచ్ వీరేందర్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంకల శ్రీశైలం , ఆవుల శివశంకర్ , డీలర్ శ్రీనివాస్ గౌడ్ ,మంచన పల్లి రాజు గౌడ్ , గుండాల వేణుగోపాల్, గుండాల సాంములైయ్య, కాంగ్రెస్ మరియు అన్నారం నరసింహ గౌడ్, బి సతీష్ గౌడ్, మొగిలిగిద్ద జగన్ గౌడ్, మొగిలిగిద్దరు రాఘవేందర్ గౌడ్, గునుగుర్తి రాజశేఖర్, చిర్ర నరసింహ, గొల్లపల్లి రాజు , పబ్బే నరేందర్ , మల్లపురం విజయ్ ( లాటు) బుయ్యని శ్రీనివాస్, గడిగే శ్రీకాంత్ గౌడ్ , వడ్ల వెంకట్ చారి, నరేష్ ముదిరాజ్ , బలిజ నవీన్, ఇ పాండు గౌడ్, రాజేష్ గౌడ్ , పవన్ ముదిరాజ్ , ప్రణవ్ గౌడ్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వరాల గ్రామంలో ఘనంగా శివ స్వాముల జ్యోతిర్ముడి కార్యక్రమం



కొల్లాపూర్ ఫిబ్రవరి 24 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)ఈ నెల 26 న మహాశివరాత్రి సందర్భంగా మండల దీక్ష, అర్ధ మండల దీక్ష చేపట్టిన సందర్భంగా నేడు మహాశివుడికి జ్యోతిర్ముడి కార్యక్రమం కల్వరాల గ్రామ శివాలయంలో గ్రామ ప్రజల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. సోమవారం శ్రీశైలం బయలుదేరి మహాశివరాత్రి రోజున మహాశివుడికి జ్యోతిర్ముడి సమర్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటకశాఖ అధికారి కల్వరాల నరసింహ, గురుస్వాములు పోచమోని గోపాలకృష్ణ, బత్తుల శివయ్య, మండల రాముడు మరియు 24 మంది శివ స్వాములు ఉన్నారు.

# పార్ట్ టైం ఆధ్యాపకులను ప్రభుత్వం ఆదుకోవాలి: టీజీఆప్త




కొల్లాపూర్ ఫిబ్రవరి 24 (నగర నిజం) తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనివర్శిటీలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకు అందరికీ 12 నెలల జీతం 50,000 ఇచ్చేవిధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అందరూ పార్ట్ టైం అధ్యాపకులకు న్యాయం చేయాలని సోమవారం తెలంగాణ విద్యాశాఖ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ఐ ఏఎస్, సభ్యులు ప్రొ. పీఎల్ విశ్వేశ్వరరావు, డా.చారకొండ వెంకటేష్ , జ్యోత్స్న శివారెడ్డి గారిని బషీర్ బాగ్ లోని విద్యాశాఖ చైర్మన్ కార్యాలయంలో కలిసిన తెలంగాణ పార్ట్ టైం లెక్చరర్ల అసోసియేషన్ (టీజీ ఆప్త) సభ్యులు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న పార్ట్ టైం లెక్చరర్లు కు వెంటనే కాంగ్రెస్ మేనిఫెస్టో (2023) అమలు చేసి ఆర్థికంగా ఆదుకోవాలని విద్యాశాఖ కమిషన్ చైర్మన్ మరియు సభ్యులను కోరడం జరిగింది. ఈ సందర్భంగా విద్యాశాఖ కమిషన్ చైర్మన్, మరియు సభ్యులు సానుకూలంగా స్పందిస్తూ ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి మీకు న్యాయం చేసేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజిఆప్త వ్యవస్థాపక అధ్యక్షులు డా. బి రవీందర్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు డా. ఎస్. కిరణ్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎర్రం నాగేంద్రం, వైస్ ప్రెసిడెంట్ డా. మరపాల కుమార స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ డా. పి.శ్రీలక్ష్మి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ లు డా. బిక్షమయ్య, డా. మంచాల లింగస్వామి, సైఫాబాద్ కళాశాల అధ్యక్షులు డా. టి శేఖర్ గౌడ్, ఉపాధ్యక్షులు డా.ఎస్ వెంకట్, డా. కాటేపాగ యూగందర్, డా. జి శ్రీనివాసులు, డా ఏడు కొండలు, డా. దాత్రిక స్వప్న, డా. ముత్యాలు, డా. మహేందర్, డా.కంచి రాజేష్ , డా. ఎర్రోళ్ల లక్ష్మణ్, డా. ఒమెరా, డా.మహేష్, డా.భీమ్ రావు, డా. పల్లవి, డా. రాము, డా. మాధవి, డా. మహతి, డా. శ్రీవైష్ణవ వేణుగోపాల్, డా. వావిల్ల కుమారస్వామి, డా రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# వన్యప్రాణుల సంరక్షణకు కట్టుబడి ఉన్నాం

- 8వ రాష్ట్ర వన్యప్రాణుల సంరక్షణ బోర్డు సమావేశంలో మంత్రి కొండా సురేఖ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 నగర నిజం: వన్యప్రాణుల సంరక్షణకు కట్టుబడి ఉన్నామని కొండ సురేఖ అన్నారు.అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ అధ్యక్షతన సోమవారం రాష్ట్ర సచివాలయంలో 8వ రాష్ట్ర వన్యప్రాణుల సంరక్షణ బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వన్యప్రాణుల సంరక్షణ, అటవీ, పర్యావరణ పరిరక్షణ అంశాలకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ జరిగింది.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వన్యప్రాణుల సంరక్షణ విషయంలో ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని స్పష్టం చేశారు. అటవీ, జీవవైవిధ్య నిర్వహణ మెరుగుపరిచే దిశగా నిపుణుల సూచనలను ఆమె స్వాగతించారు. 7వ ఎస్ బి డబ్ల్యు ఎల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించిన మంత్రి జాతీయ వన్యప్రాణుల సంరక్షణ మండలి సమీక్షకు పంపిన పలు రాష్ట్ర ముఖ్య ప్రాజెక్టులపై ఆరా తీసారు.సమావేశంలో ప్రధాన అటవీ సంరక్షణాధికారి మాట్లాడుతూ 1972 వన్యప్రాణుల సంరక్షణ చట్టం ప్రకారం రాష్ట్ర వన్యప్రాణుల సంరక్షణ బోర్డు ఏర్పాటు తప్పనిసరిగా జరగాల్సిన అంశమని వివరించారు. 52, 02.12.2024 ద్వారా తెలంగాణలో ఎస్బిడబ్ల్యూఎల్ అధికారికంగా ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.

**సమావేశంలో తీసుకున్న ప్రధాన నిర్ణయాలు:**

1. పోచారం వన్యప్రాణుల అభయారణ్యం నుంచి వెళ్లే మెదక్–యల్లారెడ్డి రహదారి విస్తరణకు అనుమతి మంజూరు.
2. అటవీ ప్రాంతాల్లో ఓ ఎఫ్ సి లైన్ల ఏర్పాటు ప్రతిపాదనలపై చర్చ.
3. ములుగులో 11 కేవీ విద్యుత్ సబ్–స్టేషన్ నిర్మాణం, నాగార్జునసాగర్ డివిజన్‌లో పెద్దగట్టు ఎత్తిపోతల పథకానికి అనుమతి.
4. యానిమల్ పాసేజ్‌ల మార్పుల కోసం 18 ప్రతిపాదనలు, మొబైల్ టవర్ల కోసం 13 ప్రతిపాదనలపై సమీక్ష. ఎన్ బి డబ్ల్యు ఎల్ కి పంపే ముందు అవసరమైన సవరణలపై చర్చ.
5. మీ–సేవ ద్వారా యానిమల్–మ్యాన్ కాంఫ్లిక్ట్ బాధితులకు పరిహారం చెల్లించడానికి కార్పస్ నిధి గురించి చర్చించారు.
6. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌ల నుంచి 1,088 కుటుంబాల పునరావాసం వివరాల పై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి.
7. కమ్యూనిటీ ఆధారిత ఎకో టూరిజం ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష. అలాగే కవ్వాల్ టైగర్ రిజర్వ్‌లో భారీ వాహనాల రాకపోకలపై నిషేధాన్ని తొలగించే అంశాల పరిశీలన.
8. రాష్ట్రవ్యాప్తంగా జంతు ప్రదర్శనశాలలు, జాతీయ పార్కులు, ఇంకా పట్టణ పార్కుల అభివృద్ధి కోసం ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలని మంత్రి సూచన. స్థానిక సేంద్రీయ చెట్లను ప్రాధాన్యతగా పెంచి, సహజ అటవీ వ్యవస్థను పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

సమావేశం చివర్లో బోర్డు సభ్యుల సూచనలను మంత్రి కొండా సురేఖ అభినందించారు. ఈ సమావేశంలో ఎస్బిడబ్ల్యూఎల్ సభ్యులు, ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, రామ్‌దాస్ నాయక్, ముఖ్య కార్యదర్శి నదీమ్, పీసీసీఫ్ దోబ్రియాల్, ఎలు సింగ్, మంత్రి పీఎస్ ఎం ఎస్ ఎస్.సోమరాజు, ఓ ఎస్ డి ఎన్. సుమంత్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పరిగి,సాధన మల్టీస్పెషల్టి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 నగర నిజం:వికారాబాద్ జిల్లా పరిగి మండల పరిధిలోని రాఘవపూర్ గ్రామంలో సాధన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రి ఎండి బంగారి రామస్వామి మాట్లాడుతూ ఈ యొక్క వైద్య శిబిరంలో వచ్చిన గ్రామ ప్రజలకి ఉచిత రక్త పరీక్షలు నిర్వహించి, ఉచిత మందులు ఇవ్వడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి 85 మందికీ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది. ప్రజలకు ఇబ్బందులు వస్తే హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేకుండా మన పరిగి లోనే అన్ని వసతులతో కూడిన సాధన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అతి తక్కువ ఖర్చులతో వైద్య సదుపాయాలు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కీర్తన, ఆస్పత్రి ఎండి బంగారి రామస్వామి, ఆస్పత్రి సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి రంగాల్లో ముందుండాలి టీ పార్క్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సి నవీన్ రెడ్డి



షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 24 నగర నిజం : నందిగామ మండల పరిధిలోని చేగూర్ ఉమ్మడి వెంకమ్మగూడ గ్రామానికి చెందిన మొగిలిగిద్ద సురేష్ గౌడ్, నూతనంగా ఏర్పాటు చేసిన టీ పార్క్ ప్రారంభోత్సవం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి, హాజరై టీ పార్క్ ప్రారంభించారు అనంతరం టీ పార్క్ యాజమాన్యం మొగిలిగిద్ద సురేష్ గౌడ్, సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ టీ పార్క్ యాజమాన్యానికి అభినందనలు తెలుపుతూ స్వయం ఉపాధి ద్వారా వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి చెంది ఆర్థిక అభివృద్ధి దిశగా అడుగులు వేసి వ్యాపారాన్ని మరింతగా విస్తృతం చేయాలని,వ్యాపారంలో ఓపిక, స్వచ్ఛత ద్వారా వ్యాపార రంగంలో రాణిస్తామని టీ పార్క్ యాజమాన్యానికి శుభాకాంక్షల ద్వారా సూచించారు.ఈ కార్యక్రమం లో మాజీ పిఎసిఎస్ చైర్మన్ విట్టల్,పిఎసిఎస్ చైర్మన్ గొర్లపల్లి అశోక్,మాజీ సర్పంచ్ లు గోవింద్ అశోక్ జెట్ట కుమార్,రాజు, సింగిల్ విండో డైరెక్టర్ జాలగూడెం అనిత సాములయ్య, నాయకులు,మంచనపల్లి శ్రీనివాస్ గౌడ్, అన్నారం నరసింహ గౌడ్, నర్సపగూడ భూపాల్,రమేష్, జాలగూడెం శ్రీశైలం,వీర్లపల్లి పాండు,కూతురు బుచ్చయ్య, బండ నర్సింలు,జెట్ట కుమార్ , బండి రమేష్,జెట్ట మహేందర్,బండ కుమార్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



నగరనిజం

25 మంగళవారం,ఫిబ్రవరి,2025

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు మిద్దెల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి ఎం. సైదులు కలెక్టరేట్ ఎదుట నిరసన జిల్లా కలెక్టర్‌కు వినతి




షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 24 నగర నిజం జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టి అనంతరం జిల్లా కలెక్టర్ కు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు చేపట్టారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మిద్దెల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి ఎం.సైదులు మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని కొత్త ఆరోగ్య భీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు అందజేయాలని రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని ఇందు కోసం ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలని ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైర్డ్ అయిన జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలు చేయాలని ఆరోగ్య భీమా పథకాన్ని ప్రవేశపెట్టి ఉద్యోగుల మాదిరిగా ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రిలో అమలుకు చొరవ చూపాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మల్లేష్ నరేష్ ఆంజనేయులు నరసింహ రెడ్డి భరత్ మధు సురేష్ వెంకట్ తదితరులు ఉన్నారు..

# షాద్నగర్ ఆర్టిసి కాలనీలో ఘనంగా శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం పాల్గొన్న ఎమ్మెల్సి నవీన్ కుమార్ రెడ్డి



షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 24 నగరనిజం షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ టిసి కాలనీ లో ఏర్పాటు చేరిన శివ పార్వతుల కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు,దేవస్థాన కమిటీ వారు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని సాదరంగా ఆహ్వానించి సత్కరించిన తర్వాత శివపార్వతుల కళ్యాణ మహోత్సవ సందర్భంగా జరుగు అనేక పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్సీ పాల్గొని కళ్యాణ ఉత్సవ పూజా కార్యక్రమాలలో కడు భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని తిలకించి ఆనంద పరవశులయ్యారు.కళ్యాణ మహోత్సవ అనంతరం వీరశైవ వేద పురోహితులచే తీర్థప్రసాద ఆశీర్వచనాలు అందుకున్నారు. కళ్యాణ మహోత్సవ సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ ముల్లోకాలను ఏలే ముక్కంటి, ఏడేడు లోకాలను ఏలే జగన్మాత పార్వతీదేవి కళ్యాణ మహోత్సవం సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ మనశ్శాంతితో పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని, ఆర్థిక సంపదలతో తులతూగాలని,ఇలాంటి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలతో ప్రజలందరి మధ్య సఖ్యతతో కూడిన భక్తి భావం పెరగాలని అందరూ క్షేమంగా ఉండేలా ఆ ఆది దంపతుల దీవెనలు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ శాంతమ్మ సుధీర్,8 వార్డు ప్రెసిడెంట్ బిక్షపతి,విష్ణుమూర్తి ,శేఖర్ నవనీత్నాథ్,నారాయణ రెడ్డి,కేపీ చారీ,మురళీ గౌడ్ అంబటిశేఖర్, విజయ,కృష్ణవేణి,పద్మమ్మ, జగదీష్ పరమేష్,నారాయణ రెడ్డి, రమేష్, శరణయ్య,చంద్రశేఖరప్ప, బాల బ్రహ్మ చారీ, జగదీష్,బాబ్లు, కాటా సుధీర్,రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నారాయణపేట,ఫిబ్రవరి 24( నగర నిజం ):నారాయణపేట మండలంలోని పెరపల్ల ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈసందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటివి ఉపకరిస్తాయన్నారు. విద్యార్థులను జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో గురువుల కృషి వెలకట్టలేనిదన్నారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే జీవితంలో సాధించలేనిది ఏది ఉండదని, చిన్ననాటి నుండి లక్ష్యాలను ఎంపిక చేసుకొని వాటి సాధన కొరకు నిరంతరం కృషి చేయాలన్నారు. ఒక్కరోజు విధులు నిర్వహించిన విద్యార్థులు మాట్లాడుతూ.. ఒక్కరోజు ఉపాధ్యాయులుగా అధికారులుగా చేయడం చాలా గర్వంగా ఉందని అన్నారు. పాఠ్యాంశాలు బోధించడం గురువులకు మాత్రమే సాధ్యమని పాఠశాలలో ఉపాధ్యాయులు గా పనిచేయడం ఓ వరం అన్నారు.ప్రధానోపాధ్యాయులుగా బాలరాజు జిల్లా కలెక్టరు గా అక్షయ డీఈవోగా మౌనిక ఎంఈఓ గా కృష్ణ ఉపాధ్యాయులుగా విజయభారతి అశ్విని భవాని అఖిల్ గణేష్ పిఈటి పవిత్ర శిరీష తదితరులు బాధ్యతలు నిర్వహించారు.అనంతరం విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఉపన్యాసాలు పాడిన పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మంచి భవిష్యత్తు

- పేట జిల్లా కలెక్టర్





నారాయణపేట, ఫిబ్రవరి 24, ( నగర నిజం ):క్రీడలలో రాణించి జాతీయస్థాయిలో బంగారు పథకాలు సాధించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ క్రీడాకారులకు తెలిపారు. రాష్ట్రస్థాయిలో జరిగిన జాతీయ 16వ బాలుర యూత్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ రాష్ట్ర మీట్ జావలిన్ త్రోలో సందీప్ బంగారు పతకం సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ సన్మానించారు. అలాగే హై జంప్ లో ప్రవీణ్ మూడవ స్థానం, తెలంగాణ చత్రపతి శివాజీ కేసరిలో రెజ్లింగ్ పోటీలలో మొదటి బహుమతి సాధించిన నాగలక్ష్మీ జిల్లా కలెక్టర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శెట్టి వెంకటేష్ ,కోచ్ హారిక, శ్రీనివాస్ పిడి భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కట్టుబడి ఉంది

- గుర్రల పోటీలు ఎంతో ఖరీదైన క్రీడలు
- న్యూఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక ప్రతినిధి క్రీడల సలహాదారు మాజీ జితేందర్ రెడ్డి.



మొయినాబాద్ ఫిబ్రవరి 24 (నగర నిజం) తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కట్టుబడి ఉందని.. దేశ విదేశాల్లో జరిగే విభిన్న క్రీడల పోటీలను తెలంగాణలో ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని మాజీ ఎంపీ, న్యూఢిల్లీలోని తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక ప్రతినిధి మరియు ప్రభుత్వ సలహాదారు (క్రీడల వ్యవహారాలు) ఏపీ జితేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అజీజ్ నగర్ రెవెన్యూ పరిధిలోని హైదరాబాద్ పోలో రైడింగ్ క్లబ్ లో వరల్డ్ ఆరీన పోలో ఛాంపియన్ షిప్ 2025 గుర్రపు స్వారీలు పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను జితేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఇందులో దాదాపు 8 దేశాల కు చెందిన గుర్రపు స్వారీల క్రీడాకారులు పాల్గొన్నారు. అనంతరం జితేందర్ రెడ్డి మాట్లాడుతూ గుర్రపు స్వారీలు అంటే ఒకప్పుడు దేశ విదేశాల్లో జరిగేవని ఇప్పుడు మన తెలంగాణలో ఏర్పాటు చేయడం సంతోషదగ్గ విషయం అన్నారు. ఖరీదైన గుర్రపు స్వారీల పోటీలు ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. నగర శివారులో దాదాపు 60 గుర్రాల తో గుర్రపు స్వారీల పోటీలు నిర్వహించడం పై నిర్వాకుడు చైతన్యను జితేందర్ రెడ్డి అభినందించాడు. ఈ పోటీలో ముగింపులో ముఖ్యమంత్రిని కలిసి ఆహ్వానిస్తానని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ఏర్పడిన తరువాత క్రీడలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. తెలంగాణ క్రీడల టూరిజాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ గుర్రపు స్వారీల పోటీలు హైదరాబాద్ పోలో రైడింగ్ క్లబ్ యజమాని చైతన్య ఆధ్వర్యంలో జరగనున్నాయి.

# విద్యార్థులకు వరంగా మారనున్న ఏ.ఐ బోధన

- ఏఐ ఆధారిత అభ్యసనం ఎఫ్ ఎల్ ఎన్ సాధనలో మెరుగ్గా వినియోగించాలి
- నారాయణపేట సిక్త పట్నాయక్ జిల్లా కలెక్టర్





నారాయణపేట, ఫిబ్రవరి 24,( నగరనిజం ) జిల్లాలో పైలట్ గా ఎంపిక చేయబడ్డ 10 పాఠశాలల్లోని 114 మంది విద్యార్థులకు ఏ ఐ ఆధారిత అభ్యసనం అందించేందుకు ఈరోజు ఆయా పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ ఏ ఎక్స్ ఎల్ కంప్యూటర్ ల్యాబ్ లను ప్రారంభించడం జరిగింది. జిల్లా కేంద్రంలోని శివాజీ నగర్ ప్రాథమిక పాఠశాలలో ఈ ల్యాబ్ ప్రారంభిస్తూ విద్యార్థుల అభ్యసనను మరింత ఆకర్షణీయంగా, ఇంటరాక్టివ్ గా నిర్వహించుటకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెరుగ్గా సహకరిస్తుందని దీని ద్వారా విద్యార్థుల స్థాయిని అంచనా వేస్తూ వారికి తగ్గ అభ్యాస కృత్యాలను జనరేట్ చేయడం ద్వారా విద్యార్థుల్లో అభ్యసనం పట్ల మరింత ఉత్సుకత ను కలిగించేలా బోధన జరపవచ్చని అన్నారు. విద్యార్థుల కంప్యూటర్ ల్యాబ్ లో ముచ్చటిస్తూ ఇలాంటి నూతన ఓ రవడిని మన జిల్లాలో ప్రారంభించడానికి చిన్నారుల ఉత్సాహమే ప్రేరణ అని, పిల్లలు నిరంతరంగా ప్రతిరోజు కంప్యూటర్ ల్యాబ్ ను వినియోగించాలని అన్నారు. ఎంపిక చేయబడ్డ 10 పాఠశాలల్లోని మూడు నాలుగు ఐదు తరగతి విద్యార్థులకు వారానికి రెండు రోజులపాటు 45 నిమిషాల అభ్యసనం కంప్యూటర్ లాబ్ ద్వారా నిర్వహిస్తామని డిఈవో గోవిందరాజులు తెలిపారు. ఎందుకు సంబంధించిన ఉపాధ్యాయుల శిక్షణను పూర్తి చేయడం జరిగిందని ఆయా పాఠశాలలకు నాలుగు కంప్యూటర్లను ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను జిల్లా కలెక్టర్ వారి సౌజన్యంతో అందించడం జరిగిందని తెలియజేశారు. జిల్లాలో మూడు మాల్ ,గుడెబలుర్ ,కర్ని ,శివాజీ నగర్ నారాయణపేట ,కొల్లంపల్లి కంసాన్పల్లి ,పల్లెర్ల ,నిడిజింత ,గుండు మాల్ మరియు నాచారం పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించడం జరిగిందని ఉపాధ్యాయులను నిరంతరం సంబంధిత ఎంఈవోలు పర్యవేక్షిస్తూ కార్యక్రమాన్ని రోజువారిగా సమీక్షిస్తారని ప్రతివారం విద్యార్థుల యొక్క అభ్యసనను డాష్ బోర్డు ద్వారా జిల్లా కలెక్టర్ గారి ప్రత్యేక పర్యవేక్షణలో సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తామని విద్యాసాగర్ తెలిపారు. కంప్యూటర్ల ప్రారంభోత్సవానికి అవసరమైన కంప్యూటర్లను ఆయా పాఠశాలలకు అందించడం జరిగిందని స్కూల్ గ్రాంట్ నుంచే ఇంటర్నెట్ కనెక్షన్ ను పొందాల్సిందిగా తెలిపారు.ఇలాంటి అవకాశాన్ని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మెరుగ్గా వినియోగించుకుంటారని తెలియజేస్తూ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మరియు ప్రధానోపాధ్యాయులు బాలరాం నాయక్ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


# ఆగమన పద్ధతిలో బోధించాలి

- నారాయణపేట డిఈఓ



నారాయణపేట, ఫిబ్రవరి 24, ( నగర నిజం ):ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఆగమన పద్ధతిలో మూర్త విషయాల నుండి అమూర్త విషయాలను బోధించాలని జిల్లా విద్యాధికారి శ్రీ. ఎం.గోవిందరాజులు ధన్వాడ కాంప్లెక్స్ సమావేశానికి హాజరై ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడారు. ఉపాధ్యాయులు ప్రతిరోజు తరగతి గదుల్లో విద్యార్థులు సులభంగా నేర్చుకొనుటకు ను ఉపయోగించి పాఠాలు చెప్పాలని ఆయన అన్నారు. జిల్లాలో అమలవుతున్నా ఫ్లన్ 40 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా రాబోవు ఎందులినే పరీక్షకు విద్యార్థులను సన్నద్ధం చేయగలరని ఆయన సూచించారు. ఫ్లన్ అనేది బేసిక్ ఫౌండేషన్ అని ఎవరీ మంత్ స్టూడెంట్ ప్రోగ్రెస్ లో మార్పు తేవాలని ఆయన ఉపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న %షామీ% విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో మార్పు సహజమని, వచ్చే విద్యా సంవత్సరం ఉపాధ్యాయులకు ద్వారా హాజరు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. లో ప్రతి టీచర్ బెస్ట్ గా ఉండాలని, ప్రతిరోజు ప్రతి విద్యార్థికి టైమర్ ఆధారంగా ఒక నిమిషంలో ఎన్ని పదాలు చదువుతున్నారో రికార్డ్ చేయాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు కార్యక్రమంలో కార్యక్రమంలో సెక్టోరల్ ఆఫీసర్ శ్రీనివాస్ స్థానిక ఎంఈఓ గాయత్రి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎం నరసింహ చారి ప్రతినిధులు విజయ్, యద్యు నందన్ మరియు సిఆర్పిలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముదిగొండ నూతన నాయబ్ తహశీల్దార్ గా లక్ష్మి



ఖమ్మం :ఫిబ్రవరి, 24(నగర నిజం ప్రతినిధి):ఖమ్మం జిల్లా ముదిగొండ మండల నూతన డిప్యూటీ తహసీల్దార్‌గా కె లక్ష్మి సోమవారం బాధ్యతలు స్వీకరించారు గతంలో సింగరేణి తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ గా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ మాట్లాడుతూ ఏవైనా సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా తమను కలవవచ్చు అని సూచించారు అలాగే మండల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ.. రెవెన్యూ పరమైన సమస్యలతో పాటు ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# హైదరాబాద్ నుండి ఖమ్మం బయలుదేరనున్న ఉప ముఖ్యమంత్రిసభలు, సమావేశాలు అన్ని రద్దు చేసుకుని ఖమ్మం వెళ్లనున్న భట్టి విక్రమార్క మల్లు



- వ్యక్తిగత సహాయకుడి మరణ వార్తకు తీవ్ర దిగ్భ్రాంతి

ఖమ్మం :ఫిబ్రవరి 24,(నగర నిజం ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తన వ్యక్తిగత సహాయకుడు పిఏ తక్కెల్లపల్లి శ్రీనివాస్ రావు మరణ వార్త విని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన మరణాన్ని వ్యక్తిగత నష్టం గా భావిస్తూ, అన్ని అధికారిక కార్యక్రమాలను రద్దు చేసుకుని ఖమ్మం బయలుదేరుతున్నారు.

# భట్టి విక్రమార్క శ్రీనివాస్ రావు భౌతిక కాయానికి నివాళులు అర్పించనున్నారు.

- ఖమ్మం చేరుకున్న అనంతరం అక్కడ రాత్రి బస చేయనున్నారు.
- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళులు



ఖమ్మం :ఫిబ్రవరి 24,(నగర నిజం ప్రతినిధి):ఎదులాపురం మున్సిపాలిటీ, వరంగల్ క్రాస్ రోడ్,లేప్రసీ కలనీ కి చెందిన పసలాది.సైదమ్మ(70),ఈ రోజు ఉదయం వారి స్వగృహం లో హార్ట్ స్ట్రోక్ తో మృతి చెందారు. కాగా వారి మృతదేహాన్ని భూక్యా.సురేష్ నాయక్ సందర్శించి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు.అలాగే వారి ఆత్మకి శాంతి కలగాలని భగవంతునికి ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి, కళ్లెం. శేశిరెడ్డి ,మల్లేష్,యిర్మీయా, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# రేషన్ కార్డ్ తొలగింపు పై ఆందోళన



ఖమ్మం :ఫిబ్రవరి 24,(నగర నిజం ప్రతినిధి):ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని బైరవునిపల్లి గ్రామానికి చెందిన మల్లెబోయిన వీరబాబు- రాధిక దంపతులకు ఇరువురు కుమార్తెలు ఉన్నారు.జనవరి నెల వరకు రేషన్ బియ్యం ను తీసుకున్నారు. ఫిబ్రవరి కోటా తీసుకునేందుకు రేషన్ దుకాణానికి వెళ్లగా రేషన్ కార్డు తొలగించినట్లు తెలిసింది. రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి విచారించగా.. కొత్తగా పెళ్లి కావడంతో రేషన్ కార్డు తొలిగించారని చెప్పడంతో ఖంగుతిన్నారు.మాకు పెళ్లి జరిగింది ఎప్పుడో 26 ఏళ్ల కిందట ఇప్పుడు రేషన్ కార్డు తీయటం ఏమిటని అధికారులను నిలదీశారు. తాము ఫిర్యాదు, దరఖాస్తు చేయకుండా ఎలా తొలగిస్తారంటూ. అసలు అధికారుల ప్రమేయం లేకుండానే ఈ ప్రక్రియ ఎలా జరుగుతుందని బాధితులు సోమవారం గ్రీవెన్స్ ఆందోళనకు దిగారు.. కుట్ర పూరితంగా రేషన్ కార్డు ను తొలిగించటం పట్ల భగ్గుమన్నారు. ఇంతకు ముందు గ్రీవెన్స్ ఫిర్యాదు చేసి తహసిల్దార్ చెప్పటం జరిగింది అయినా కూడా ఎవరు పట్టించుకోవటం లేదని బాధితులు వాపోయారు. అవసరమైతే కలెక్టర్ కార్యాలయం "వద్ద నిరహార దీక్ష చేస్తామని హెచ్చరించారు.దీనిపై సంబంధించిన పై అధికారులు పూర్తిస్థాయి విచారణ చేసి తమకు న్యాయం చేయాలని కోరారు.

## కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలు హాస్యాస్పదం

- **టిడిపి నాయకులు కోలను వేణుగోపాల్ రెడ్డి**



హైదరాబాద్ ఫిబ్రవరి 24 (నగరనిజం న్యూస్ )బీబిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని టిడిపి నాయకులు కోలను వేణుగోపాల్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 ఏళ్లు దాటినా బిఆర్ఎస్ నేతలు మనం ఇంకా ఆంధ్ర పాలకుల పాలనలో ఉన్నామన్న భ్రమలు పడుతున్నారని విమర్శించారు.ముఖ్యమంత్రి తీరు టోపి మాత్రం తన నెత్తి మీద పెట్టుకొని ,లాటి మాత్రము పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి చేతిలో పెడుతుండు..గురుశిష్య సంబంధమును నిజము చేస్తూ కృష్ణా జలాలను పక్కరాష్ట్రం వాళ్లకు వదిలిపెడుతుండు..కనీసం రక్షణ కోసము ప్రభుత్వ పక్షాన పోరాటం చేస్తలే అంటున్నారని అసలు బిఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో చేసింది ఏమిటని ప్రశ్నించారు. ని అనుక్షణము తన ఆధీనంలో పెట్టుకొని తెలంగాణ రైతాంగానికి నీరు అందించినపుడు మరి తెలంగాణ ఆంధ్ర నీటి గొడవలు ఎందుకు సాగుతున్నాయని ప్రశ్నించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీల గెలుపు బిసి ల రాజ్యాధికారానికి మలుపు

- **ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను మాత్రమే గెలిపించండి!**
- **బిసి ఉద్యమ నాయకుడు భయ్యా వెంకటేశ్వర్లు యాదవ్ పిలుపు**



హైదరాబాద్ ఫిబ్రవరి 24 (నగరనిజం న్యూ స్) : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీ అభ్యర్థులనే గెలిపించి సామాజిక న్యాయాన్ని నిలబెట్టాల నిబిసి ఉద్యమ నాయకుడు భయ్యా వెంకటేశ్వర్లు యాదవ్ పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించుకొని బీసీల సత్తా చాటాలని అని అన్నారు. "ఇప్పటి వరకు మేము ఎంతో సహనంతో ఉన్నాం, కానీ ఇక మౌనంగా ఉండే సమయం కాదు! న్యాయం కోసం, హక్కుల కోసం, బీసీ అభ్యర్థుల విజయకేతనాన్ని ఎగురవేయాల్సిన సమయం వచ్చింది. బీసీల హక్కులను హరించేవారికి తగిన బుద్ధి చెప్పే సమయం ఇది!" అని ఆయన పేర్కొన్నారు. . బీసీ ఉపాధ్యాయుల శ్రమ, కృషి, త్యాగం అందరికీ తెలిసిందే. కానీ రాజకీయ ప్రబలత పేరుతో వారిని పక్కకు నెట్టే కుట్రలు అణచివేయాల్సిన అవసరం ఉంది. "బీసీ ఉపాధ్యాయుల ప్రగతికి అడ్డు నిలిచే ప్రతి దుష్టశక్తికి ఈ ఎన్నికల్లో గట్టి గుణపాఠం చెప్పాలన్నారు. బిసి ఉద్యమ హెరీమగుండాన్ని రగిలించిన తీన్మార్ మల్లన్న ఉద్యమ స్ఫూర్తి తో ప్రతి ఒక్క బిసి బిడ్డ తమ విలువైన ఓటు ను బిసి ఆద్యార్థుల కు వేసి గెలిపించాలని కోరారు. ఇది వ్యక్తుల పోటీ కాదు, ఇది ఒక సామాజిక పోరాటం, బీసీ ఉపాధ్యాయుల గొంతుకు ధ్వని ఇవ్వాల్సిన సమయం ఇది. అందుకే బీసీ అభ్యర్థులనే గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కదలిక తప్పనిసరి! న్యాయానికి నిలబడి, సామాజిక న్యాయాన్ని స్థాపిద్దాం! ముందుకు వెళ్దామన్నారు. మన సత్తా చటాడానికి ఇదే సర్కైన సమయం అని భయ్యా వెంకటేశ్వర్లు యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మన బీసీ అభ్యర్థులను గెలిపించుకోవడం మన ఆత్మ గౌరవానికి ప్రతీక అన్నారు. బి సి ఉపాధ్యాయుల విద్యావంతులారా ఆలోచించండి ఎక్కడ కూడా ఓసీల మాటలతో ఎన్ని ప్రలోబయలు పెట్టిన లొంగ గవద్దని అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు.

## ఇన్సూరెన్స్ చెక్కును పంపిణీ చేసిన వున్నం బ్రహ్మయ్య

- **పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి సహకారంతో**



ఖమ్మం :ఫిబ్రవరి :24,(నగర నిజం ప్రతినిధి):రాష్ట్రంలో బిఆర్ఎస్ సభ్యుల కుటుంబాలకు పార్టీ భరోసాగా నిలిచే కార్యక్రమాన్ని పార్టీ అధినేత మాజీ సీఎం కేసీఆర్ ఏర్పాటు చేశారని పార్టీ మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య అన్నారు.నేలకొండపల్లి మండలంలోని గువ్వల గూడెం గ్రామానికి చెందిన మాతంగి అశోక్.ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. వారికి బిఆర్ఎస్ సభ్యత్వం కలిగి ఉండడంతో పార్టీ సమూహ ప్రమాద బీమా నుంచి మంజూరైన రూ.2 లక్షల రూపాయల చెక్కును. పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య నేడు నేలకొండపల్లి పార్టీ క్యాంపు కార్యాలయంలో వారి తండ్రి మాతంగి దుర్గాప్రసాద్‌కి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ సభ్యత్వం తీసుకున్న ప్రతి సభ్యుడి కుటుంబానికి 'నేనున్నా'నంటూ మన బి ఆర్ఎస్ అధినేత కేసీఆర్ భరోసాగా నిలిచి వారి కుటుంబాలకు ఆర్థికసాయం అందించేందుకు శ్రీకారం చుట్టారన్నారు. దీనివల్ల ఆ కుటుంబాలకు ఎంతో కొంత పార్టీ ద్వారా ఆర్థికసాయం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నేలకొండపల్లి సొసైటీ డైరెక్టర్ నంబూరి సత్యనారాయణ,వంగూరి మహేష్,గుగులోతు నాగయ్య, బొల్లికొండ వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆనందం కోసమే కాకుండా ఆరోగ్యం కోసం కూడా క్రీడలు ఎంతో అవసరం

- **తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి**



హైదరాబాద్ ఫిబ్రవరి 24 (నగరనిజం న్యూస్ )పదవి విరమణ పొందిన తర్వాత ఆనందం కోసమే కాకుండా ఆరోగ్యం కోసం కూడా క్రీడలు ఎంతో అవసరమని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మహిళా పెన్షనర్స్ ఆటల పోటీలను తెలంగాణ ఉమెన్ కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి తో కలిసి ప్రారంభించారుఈ పోటీలలో ఫాస్ట్ వాక్,మ్యూజికల్ చైర్, స్పీడ్ రన్నింగ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వయసుతో నిమిత్తం లేకుండా క్రీడల్లో పాల్గొనడం ఆరోగ్యానికి దోహదం చేస్తుందని, విశ్రాంత ఉద్యోగులు సీనియర్ సిటిజన్స్ క్రీడల్లో క్రియాశీలకంగా పాల్గొనడం ఎంతో అవసరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మహిళా పెన్షనర్స్ ఫోరం చైర్ పర్సన్ శ్రీమతి ఆర్ ఉమాదేవి, కోర్ చైర్ పర్సన్ శ్రీమతి కే ధనలక్ష్మి కన్వీనర్ ఎస్ ఎం ఎల్ నాగమాంబ, జూపాక సుభద్ర పెన్షనర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు లక్ష్మయ్య పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిని దృష్టి లో పెట్టుకని వినియోగదారులకు మంచి నీళ్ళ ఇవ్వండి



- **పెట్రోల్ బంకు యాజమాన్యాలకు పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డి టి "మాచన" సూచన**

నల్లగొండ ఫిబ్రవరి 24.. వేసవి ని దృష్టి లో పెట్టుకని వినియోగదారులకు మంచి నీళ్ళను అందించడానికి ప్రాధాన్యం ఇవ్వాలని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ పెట్రోల్ బంకు యాజమాన్యాలకు సూచించారు.సోమవారం నాడు ఆయన చింతపల్లి మండలం లో పలు పెట్రోల్ బంకు ల ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ.. వినియోగదారులు పెట్రోల్ బంకు కు వచ్చినపుడు విఐపి గా పరిగణించాలని,అలాగే "మంచి నీళ్ళు తాగండి"," సార్..వాటర్ తాగుతరా?!" అని మర్యాద గా అడగటం వల్ల వినియోగదారుల ఆదరణ అధికం అయ్యే అవకాశం లేకపోలేదని రఘునందన్ అభిప్రాయ పడ్డారు

## ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు తెలంగాణ విశ్వవిద్యాలయం అభివృద్ధికి మలుపు

- **పట్టభద్రుల మద్దతు కోరిన- న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్**



నిజాంబాద్ ఫిబ్రవరి 24 (నగర నిజం న్యూస్ ) ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు తెలంగాణ విశ్వవిద్యాలయం అభివృద్ధికి మలుపు అని న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ అన్నారు.ఈ మేరకు నిజాంబాద్ లో మెదక్ నిజాంబాద్ అదిలాబాద్ కరీంనగర్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపవుకోశం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ పేరుతో ఉన్న తెలంగాణ విశ్వవిద్యాలయమును సుందర వందరముగా తీర్చిదిద్దుటకు మెదక్ నిజాంబాద్ అదిలాబాద్ కరీంనగర్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి కి క్రమ సంఖ్య రెండు పై ప్రథమ ప్రాధాన్యతో ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అందర్నీ పేరుపేరునా కోరారు. ఇట్టి విషయంలో తెలంగాణ విశ్వవిద్యాలయం అభివృద్ధి కోసం శ్రీ తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని తెలంగాణ విశ్వవిద్యాలయం అభివృద్ధికి పట్టభద్రుల యొక్క సంక్షేమానికి ఉపయోగిస్తామని తెలియజేశారు. ఈఎన్నికల ప్రచగరం లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా మెదక్ పార్లమెంట్ కాంటెస్ట్ ఎంపీ జి సాయ గౌడ్, మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొలుపుల రత్నయ్య, యువ నాయకులు జయరాజ్ మరియు పట్టబద్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 నగర నిజం :వికారాబాద్ జిల్లా వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలోని ధర్మ విద్యాలయం పాఠశాల 2008-2009 బ్యాచ్ కి చెందిన విద్యార్థులు ఆదివారం నాడు వికారాబాద్ టౌన్ లో కెనరా బ్యాంక్ వెనుక ముద్దమల్లప్ప బ్యాంకిట్ హాల్లో పూర్వ విద్యార్థులు గురువుల మధ్యల పూర్వ విద్యార్థుల సమ్మేలని ఘనంగా జరుపుకున్నారు. ధర్మ విద్యాలయం పాఠశాలను 1947 సంవత్సరం లో ముద్ద సుధాకర్ స్థాపించబడినారు. పూర్వ విద్యార్థులు కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. ఆనాడు చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉండడం గర్వకారణం ఉందన్నారు విద్యార్థులు. 16 సంవత్సరం తర్వాత తమను తాము గుర్తుంచుకొని సత్కరించుకోవడం ఎంతో సంతోషం కలిగిస్తుంది అన్నారు. ధర్మవిద్యాలయం పాఠశాలలో చదువుకున్న జ్ఞాపకాలను ఆనాటి మధుర స్మృతులను మరొకసారి జ్ఞాపకం చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను వారి మధ్యలో ఆనంద ఉత్సవంగా గడిపారు. 2008-2009 బ్యాచ్ మొదటి వాళ్ళు గెట్ టుగెదర్ పార్టీ చేయడం చాలా సంతోషంగా ఉంది పూర్వ విద్యార్థులంతా ఒకే చోట చేరుకొని ఒకరినొకరు గురువులను సన్మానించి ఆనందంగా గడిపారు. మా విద్యార్థులకు బోధించిన పాఠాలు ఇప్పటికింకా గుర్తు వస్తున్నాయి. విద్యార్థులను మా పిల్లలుగా భావించి వారికి మంచి బోధన అందించడం జరిగింది. మా పిల్లలు మంచి ఉన్నంత స్థాయి లో ఉన్నందుకు మాకు ఎంతో గౌరవంగా ఉంది అని గురువులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాంబశివ శర్మ, విజయలక్ష్మి, కామర సుల్తానా, పద్మజ, రోజా, శశాజది బేగం, గురువులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈదురు గాలులకు నేలకు ఒరిగిన మొక్కజొన్న పంట



- **రూ,4 లక్షలు పంట నష్టం**


నారాయణపేట, ఫిబ్రవరి 24, ( నగర నిజం): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని ఇబ్రహీంపట్నం గ్రామంలో ఈదురుగాలులకు మొక్కజొన్న పంట నేలకు వరగడంతో దాదాపు రూ నాలుగు లక్షల వరకు పంట నష్టం వాటిల్లిందని ఇబ్రహీంపట్నం గ్రామ రైతు మన్యం మరికల్ మండల కేంద్రంలో సోమవారం స్థానిక విలేకరులతో తెలిపారు. మండల వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి నష్టపోయిన మొక్కజొన్న పంటకు ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందేలా చూడాలని రైతు మన్యం అధికారులను కోరుతున్నారు.

## పిఎసిఎస్ డైరెక్టర్ ని పరామర్శించిన సోలిపేట సతీష్ రెడ్డి



దుబ్బాక నియోజకవర్గం, ఫిబ్రవరి, 24 ,(నగర నిజం): దుబ్బాక మున్సిపల్ పరిధిలోని దుంపలపల్లి గ్రామానికి చెందిన పిఎసిఎస్ డైరెక్టర్ బోయ యాదగిరి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని, వారిని పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి.ఈ కార్యక్రమంలో వారితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సోలిపేట సతీష్ రెడ్డి



దుబ్బాక నియోజకవర్గం, ఫిబ్రవరి, 24,(నగర నిజం): దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చేర్వపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు సీతని స్వామి దాస్ కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి.ఈ కార్యక్రమంలో వారితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



అక్బర్ పేట భూంపల్లి మండలం, ఫిబ్రవరి ,24,(నగరనిజం):చిట్టాపూర్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్వేయగారి శ్రీనివాస్ గౌడ్ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఆర్థిక సాయం అందజేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా నాయకులు సోలిపేట ప్రసాద్ రెడ్డి, చెరుకు అమర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రెడ్డి బాల్ నర్సు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తీగల స్వామి గౌడ్, మంతూరి బాబు, గాజుల రమేష్, ఎండి అజిత్, దుబ్బాక భాను గౌడ్, బాలయ్య, బాల్తే వెంకటేశం, భూంపల్లి భీమ్ రావు, నిజాముద్దీన్ ఎండి తదితరులు పాల్గొన్నారు

# రాచకొండ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి చేయుత



- ఎన్నారై మండల విశ్వనాథ్
- సహకారం తో సిసి రోడ్డు నిర్మాణం

చౌటుప్పల్ ఫిబ్రవరి 24 (నగర నిజం) : సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ లోని శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవాలయం వద్ద చౌటుప్పల్ మండలం దామెర గ్రామానికి చెందిన ఎన్నారై మండల విశ్వనాథ్ సంగీత దంపతులు తమ సొంత నిధులతో శివలింగం చుట్టూ 60 వేల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణం చేశారు. స్వయంభు శంభు లింగేశ్వర స్వామి భక్తుడైన విశ్వనాథ్ సంగీత దంపతులు స్వదేశానికి వచ్చిన ప్రతిసారి స్వయంభు శివలింగమును సందర్శించి పూజలు నిర్వహిస్తుంటారు. దేవాలయం అభివృద్ధికి తమ వంతు చేయూతను అందించాలని ఉద్దేశంతో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఆలయ అభివృద్ధికి మరింత సహకారం అందిస్తానని విశ్వనాథ దంపతులు తెలిపారు. దేవాలయం వద్ద సిసి రోడ్డు నిర్మాణం చేసిన విశ్వనాథ్ సంగీత దంపతులను ఆలయ ప్రతినిధులు అభినందించారు.

# త్రిశక్తి ఆలయానికి విరాళం అందజేత









ములుగు మండలం, ఫిబ్రవరి, 24,(నగరనిజం): పూల బోయిన అశోక్ ముదిరాజ్ తునికి బొల్లారం 22,222/- రూపాయలు విరాళం రాయడం జరిగింది. అనంతరం ములుగు కేంద్రానికి చెందిన బట్టు అంజిరెడ్డి తండ్రి చంద్రారెడ్డి 21000 /-రూపాయలు విరాళం అందించడం జరిగింది. మరియు జగదేవపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాగుల రాజు తండ్రి బాలయ్య 10,116/-రూపాయలు నగదు విరాళం త్రిశక్తి ఆలయానికి అందించడం జరిగింది.వారికి, వారి కుటుంబ సభ్యులందరికీ అమ్మవార్ల ఆశీర్వాదం అందించాలని వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతొ , సుఖ సంతోషాలతో కలిగి ఉండాలని ప్రజ్ఞాపూర్ ముదిరాజ్ ఆలయ కమిటీ సభ్యులు మనస్ఫూర్తిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో రొట్టెల శ్రీనివాస్, శ్రీరామ్ కృష్ణ ,కదుల్ల దేవేందర్, కాటు కళ్యాణ్ , కాటు రాజు, ఎల్ల నరేష్ ,తదితరులు పాల్గొన్నారు

# ఎంజర్లలో స్వయంభు అనంతపద్మనాభ స్వామి ఆలయ పునః ప్రారంభోత్సవం. పాల్గొన్న సీఐ నరసింహారావు, మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి





షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 24 నగర నిజం కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో ఆలయ కమిటీ చైర్మన్ విజయవాడ అనిత రెడ్డి,మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వయంభు శ్రీ అనంతపద్మనాభస్వామి ఆలయ పునః ప్రారంభోత్సవ కార్యక్రమానికి సోమవారం కొత్తూరు సీఐ నరసింహారావు, మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆధ్యాత్మిక చింతన అలవర్చుకొని భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు భగవంతుడిని భక్తి భావంతో కొలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బ్యాగరి సత్తయ్య, కాట్న రాజు,రవి నాయక్,ఉప సర్పంచ్ నరసింహారెడ్డి, నందిగామ సుధాకర్,దశరాత్ నాయక్,రాములు గౌడ్, నరేందర్ రెడ్డి,నవీన్ రెడ్డి,రవి నాయక్,తదితరులు పాల్గొన్నారు.కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో స్వయంభు అనంత పద్మనాభ స్వామిని కొత్తూరు సిఐ నరసింహారావు దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాసులు, కొత్తూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్,ఎస్పి పల్లి సురేష్,ఎర్రోళ్ల జగన్,దేశాల రమేష్,తదితరులు పాల్గొన్నారు.



# దావాజిపల్లి గ్రామంలోని శివ పార్వతుల విగ్రహాల ఆవిష్కరణలో పాల్గొన్న

- ఆలయంలో ఉన్న సి సి కెమెరాలను పరిశీలించి
- నేరాలు- మోసాల పట్ల ప్రజలు అప్రమాతంగా ఉండాలి
- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్





వనపర్తి జిల్లా: నగర నిజం ఫిబ్రవరి 42 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) పానగల్ మండలం దావాజి పల్లి గ్రామంలో సోమవారం నాడు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో గ్రామానికి చెందిన నాగేశ్వర్ రావు ఆహ్వాన మేరకు నూతనంగా ఏర్పాటు చేసిన శివపార్వతుల విగ్రహాలను జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొని అనంతరం. ఆలయంలో ఉన్న సీసీ కెమెరాల పరిశీలించి, ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సెంట్రల్ లాక్ ఉద్దేశాన్ని అవగాహన కల్పించారు . సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వో ద్దని సూచించారు. గ్రామంలో అందరూ ఐక్యమత్యంతో ఉంటూ సోదరభావంగా మెలగాలని ఎస్పీ అన్నారు ఈ కార్యక్రమంలో పాన్ గల్ ఎస్సై, శ్రీనివాసులు, గ్రహదాత ఏ నాగేశ్వరరావు పెద్దలు యువకులు మహిళలు గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది భారీ సంఖ్యలో ఉన్నారు .

# తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు నవపేట్ రవీందర్ గౌడ్,



షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 24 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలోని పెంజర్ల వై జంక్షన్ వద్ద తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఘనంగా స్వాగతం పలికి శాలువలతో ఘనంగా సన్మానించిన రంగాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవపేట్ రవీందర్ గౌడ్ సన్మానించారు.

# ఫిర్యాదులు స్వీకరించి తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్



వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ . రావుల గిరిధర్ ఐపిఎస్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలుసూచనలు చేయడమైనది.

సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 05 మంది ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్సైలకు మరియు సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలియజేశారు. ప్రజావాణిలో మొత్తం 05 ఫిర్యాదులు 01,భూ ఫిర్యాదులు 02, పరస్పర గొడవలు 02 ఫిర్యాదులు వున్నాయి.

# జర్నలిస్టుల కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి జర్నలిస్టుల వినతి



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 24 ( నగరనిజం ) : జర్నలిస్టుల కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హామీ ఇచ్చారు. ఇబ్రహీంపట్నం, మంచాల జర్నలిస్ట్ సీతారాంపేట్ కాలనీ సమస్యలపై సోమవారం జర్నలిస్టులు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని తమ యొక్క నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రాన్ని అందజేశారు. అదేవిదంగా కాలనీలో విద్యుత్ సౌకర్యం, మంచినీటి సమస్య, డ్రైనేజీ, తదితర సమస్యలపై ఎమ్మెల్యేతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి మాట్లాడుతూ... జర్నలిస్టుల కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కాలనీలో విద్యుత్ సౌకర్యం, మంచినీరు, డ్రైనేజీ తదితర సమస్యలను వీలైనంత త్వరలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఆమోఘం అన్నారు. జర్నలిస్టులంతా ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. సీతారాంపేట్ జర్నలిస్టుల కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జర్నలిస్టులు ఆర్.కె యాదవ్, పల్లాటి జగన్, చెరుకూరి మల్లేష్, పాండురంగారెడ్డి, హనుమంతు సుదర్శన్, అల్లంపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చరవాణికి దూరంగా ఉండాలి




ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 24 ( నగరనిజం ) : పాఠశాల విద్యార్థులు చరవాణి ఉపయోగించడం శ్రేయస్కరం కాదని రాచకొండ షీ టీం సిబ్బంది తెలిపారు. సోమవారం యాచారం మండల పరిధిలోని కురిమిద్ద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో రాచకొండ షీ టీం సిబ్బంది ఎల్లమ్మ, సంగీత మాట్లాడుతూ... సామాజిక మాధ్యమాల ప్రభావం గురించి తెలియజేశారు. సామాజిక మాధ్యమాలలో చాటింగ్, రీల్స్ చేయడం వలన విలువైన సమయాన్ని కోల్పోవడంతో పాటు ఇబ్బందులు కొని తెచ్చుకుంటున్నారని తెలిపారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాలలోని ఆడపిల్లల ఫోటోలు, వీడియోలు మార్చి వేధింపులకు గురి చేస్తున్నారని వివరించారు. ఆడపిల్లల భద్రత విషయంలో షీ టీంకు ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు చేపడతామని వారు అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తు పాండురంగారెడ్డి మాట్లాడుతూ... ఆడపిల్లలలో ఆత్మస్థైర్యం నింపడానికి పాఠశాలలో కరాటే శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. అడపిల్లలు తమ సమస్యలను తెలియజేయడానికి పాఠశాలలో మహిళా ఉపాధ్యాయినిలతో కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. అన్ని రంగాల్లో ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్వప్న, శ్రీనివాస్, అశోక్, వీరమణి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# పేద రైతుల భూ సమస్యలు పరిష్కరించాలి

- రైతు భరోసా పథకం వెంటనే వర్తింపజేయాలి
- సీపీఐ(ఎం) నాయకులు, మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ
- ప్రజావాణిలో కలెక్టర్ కు వినతిపత్రం అందజేత



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 24 ( నగరనిజం ) : పేద రైతుల భూ సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) నాయకులు, మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ అన్నారు. రైతు భరోసా పథకం వెంటనే వర్తింపజేయాలన్నారు. ఈ మేరకు సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో కలెక్టర్ కు రైతులతో కలిసి వారు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు పోచమోని కృష్ణ, పల్లె వీరయ్య మాట్లాడుతూ... సాగుదాయకమైన భూములకు రైతు భరోసా పథకం వర్తించదని అధికారులు చెప్పడం విచారకరమని అన్నారు. దళితులు, పేద రైతులు 50, 60 ఏళ్ల నుండి సాగుచేసుకున్నవారికి రైతు భరోసా రాదనడం ఏమిటని అన్నారు. ఇప్పటికైనా సాగు భూములకు రైతు భరోసా పథకం అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బండలేమూర్ రెవిన్యూ పరిధిలో దళితులకు గతంలో 33 మంది దళితులకు ఎకరం 16 గుంటల చొప్పున సర్టిఫికెట్లు ప్రభుత్వం ఇవ్వడం జరిగిందని, వారికి పాసుబుక్కులు కూడా వచ్చాయని, కానీ మధ్యలో ఇంత భూమి కట్టే కేవలం 20 గుంటలు మాత్రమే మిగిలిందని అన్నారు. కట్ అయిన భూమిని రైతులకు ఎక్కించి వారికి న్యాయం చేయాలన్నారు. లోయపల్లి రెవెన్యూ పరిధిలోని 334 వందల ముప్పై ఐదు 335 సర్వే నెంబర్లు అనేకమంది దళితులు గిరిజనులు బలహీన వర్గాల వారికి ప్రభుత్వం లావని పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. అట్టి భూముల్లో 60, 70 ఏళ్ల నుండి వ్యవసాయం చేసుకుంటున్నా నేడు రైతు భరోసా రాదని చెప్తున్నారని అన్నారు. ఇట్టి భూములను మరోసారి పరిశీలించి రైతు భరోసా వచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు పథకం అందిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అట్టి భూములు వ్యవసాయానికి పనికిరావు అని చెప్పి రైతు భరోసా వర్తించదని చెప్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుపేదలైన రైతులకు ఎకరం రెండు ఎకరాలు ఉన్న వారికి రైతు భరోసా ఇవ్వకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా ఆ రైతులకు రైతు భరోసా పథకం అందేలా చూడాలని కోరారు. మరోవైపు తాతల కాలం నుంచి ప్రభుత్వం పంపిణీ చేసిన భూముల్లో ప్రభుత్వం సర్టిఫికెట్ ఇచ్చినప్పటికీ పాసుబుక్ రాలేదని వారందరికీ పాసుబుక్కులు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు ఆకారం కృష్ణ, జాపాల సుదర్శన్, కొంకాని కృష్ణ, రైతులు సత్తయ్య, శంకరయ్య, యాదయ్య, మల్లయ్య, నరసమ్మ, వెంకటమ్మ, రమేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి
- వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలి
- అధికారులకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశాలు
- ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 70 ఫిర్యాదులు



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 24 ( నగరనిజం ) :ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీతలతో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగులో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ 36, ఇతర శాఖలకు 34 , మొత్తం 70 దరఖస్తులు అందాయని తెలిపారు.అనంతరం జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... రాబోయే ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలల్లో విద్యార్థులు ఈవిద్యా సంవత్సరంలో 100/100 శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని విద్యాశాఖ అధికారికి సూచించారు. పదవ తరగతిలో సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ఆయా సబ్జెక్టులలో ప్రత్యేక తరగతులు నిర్వహించి మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాల/కళాశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు చేపట్టాలన్నారు. రానున్న వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి ఏర్పకుండా చర్యలు చేపట్టాలని, మరమ్మత్తులు ఏమైన ఉంటే వెంటనే చేపట్టి నీటి ఎద్దడిని నివారించాలని తెలిపారు. వేసవి కాలంలో నీటి సరఫరా సమస్యలు గుర్తించి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో మండల మున్సిపల్ పరిధిలో మరమ్మత్తులు ఉంటే చేయించి నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. గ్రామ పంచాయతీ పరిధిలో మండల మున్సిపల్ పరిధిలో అధికారులు సమన్వయంతో పనిచేసే రాబోయే వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ప్రణాళిక బద్ధంగా పని చేయాలని సూచించారు. ముఖ్యంగా ఎక్కడైతే సమస్యలు ఉన్నాయో ఆయా గ్రామాలు నీటి సరఫరా అధికారులు సందర్శించి అందుకు కావలసిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నీరు వృధా కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- యువత తమ లక్ష్యాల వైపు మొగ్గు చూపాలి
- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు
- యువతకు గ్రీన్ ఫార్మాసిటీ సీఐ కృష్ణంరాజు సూచన




ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 24 ( నగరనిజం ) : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ, తమ లక్ష్యాల వైపు మొగ్గు చూపాలని గ్రీన్ ఫార్మాసిటీ సీఐ కృష్ణంరాజు యువతకు సూచించారు. యువత ఈజీ మనీకి అలవాటు పడి బెట్టింగ్, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని తెలిపారు. సోమవారం గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని బెగరికంచ గ్రామంలో చెడు వ్యసనాలపై, డ్రగ్స్, ఆన్ లైన్ గేమ్స్, తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... శ్రమించి సాదించాల్సిన విజయాలను మరిచి మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ బంగారు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. మండల పరిసరాలల్లో ఎక్కడైనా గంజాయి, డ్రగ్స్, గుడుంబా మరే ఇతర మత్తుకు సంబంధించిన వివరాలు గాని, వాటిని రవాణా చేసే వ్యక్తులు గాని ఉన్నట్టు అనుమానం ఉన్న వెంటనే తమ పరిధిలోని పోలీస్ అధికారులకు గాని, డైల్ 100 కు గాని, జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులకు తెలపాలని పేర్కొన్నారు. యువత సక్రమమైన మార్గంలో నడుచుకోవాలని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బెట్టింగ్, పేకాటలపై నిఘా ఉంటుందని తెలిపారు. అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలకు పోలీస్ వ్యవస్థ అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రీన్ ఫార్మాసిటీ ఎస్ఐ తేజంరెడ్డి, పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కట్టుబడి ఉంది..

- గుర్రల పోటీలు ఎంతో ఖరీదైన క్రీడలు
- న్యూఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక ప్రతినిధి క్రీడల సలహాదారు మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి.







మొయినాబాద్ ఫిబ్రవరి 24 (నగర నిజం) తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కట్టుబడి ఉందని.. దేశ విదేశాల్లో జరిగే విభిన్న క్రీడల పోటీలను తెలంగాణలో ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని మాజీ ఎంపీ, న్యూఢిల్లీలోని తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక ప్రతినిధి మరియు ప్రభుత్వ సలహాదారు (క్రీడల వ్యవహారాలు) మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అజీజ్ నగర్ రెవెన్యూ పరిధిలోని హైదరాబాద్ పోలో రైడింగ్ క్లబ్ లో వరల్డ్ ఆరీన పోలో ఛాంపియన్ షిప్ 2025 గుర్రపు స్వారీలు పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఇందులో దాదాపు 8 దేశాల కు చెందిన గుర్రపు స్వారీల క్రీడాకారులు పాల్గొన్నారు. అనంతరం జితేందర్ రెడ్డి మాట్లాడుతూ గుర్రపు స్వారీలు అంటే ఒకప్పుడు దేశ విదేశాల్లో జరిగేవని ఇప్పుడు మన తెలంగాణలో ఏర్పాటు చేయడం సంతోషదగ్గ విషయం అన్నారు. ఖరీదైన గుర్రపు స్వారీల పోటీలు ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. నగర శివారులో దాదాపు 60 గుర్రాల తో గుర్రపు స్వారీల పోటీలు నిర్వహించడం పై నిర్వాకుడు చైతన్యను జితేందర్ రెడ్డి అభినందించాడు. ఈ పోటీలో ముగింపులో ముఖ్యమంత్రిని కలిసి ఆహ్వానిస్తానని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ఏర్పడిన తరువాత క్రీడలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. తెలంగాణ క్రీడల టూరిజాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ గుర్రపు స్వారీల పోటీలు హైదరాబాద్ పోలో రైడింగ్ క్లబ్ యజమాని చైతన్య ఆధ్వర్యంలో జరగనున్నాయి.

# ఘనంగా కెనడీ హైస్కూల్లో అన్యువల్ డే వేడుకలు









నాగోల్ /నగర నిజం : నాగోల్ డివిజన్ పరిధి ఆనంద్ నగర్ లోని గోపాలకృష్ణ పురం లో గల కెనడీ హైస్కూల్లో కరస్పాండెంట్ కే. కరుణాకర్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయురాలు కె. విజయలక్ష్మి ఆధ్వర్యంలో అన్వల్ డే వేడుకలు ఆదివారం నాడు ఎంతో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ మేరకు విద్యార్థులు తమ ఆట, పాటలతో, డాన్సులతో, స్కిట్స్ తో అందర్నీ ఆకట్టుకున్నారు. కాగా ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్, మునుగోడు ఎక్స్ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి, స్థానిక కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, తెలంగాణ సాహిత్యకాడమీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్, ఉప్పల్ లోని ఐకాన్ స్కూల్ కు కరస్పాండెంట్ ఎలుగేటి మోహన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంతో ఉత్సాహంగా ఈ అన్యువల్ డే వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. జీవితంలో వీరు ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ గత 15 ఏళ్ల నుండి ఇంతే ఘనంగా ప్రతి సంవత్సరం అన్యువల్ డే వేడుకలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఎంతో సందడిగా ఈ అన్యువల్ డేవేడుకల్లో పాల్గొన్నారని తెలిపారు. ఈ స్కూల్ ప్రారంభోత్సవంలో ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారని మళ్లీ 15 సంవత్సరాల తర్వాత అన్యువల్ డే కు పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. అన్యువల్ డే ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులను సాంస్కృతిక కార్యక్రమాల వైపు ప్రోత్సహించిన ప్రతి తల్లిదండ్రులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముగిసిన అంతర పాఠశాల ఖోఖో ఛాంపియన్షిప్




రంగారెడ్డి జిల్లా/నగరనిజం: పెద్ద అంబర్ పెట్ మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూర్ వ్యాస్ మోడల్ స్కూల్ యాజమాన్యం ఖో ఖో పోటీలు నిర్వహించరు పిల్లలు చదువుతోపాటు క్రీడాలలో కూడ రాణించాలన్నా ఉద్దేశంతో ఈ పోటీలు నిర్వహించడం జరిగిందని అన్నారు ఈ పోటీలలో వివిధ పాఠశాలలకు చెందిన 16 బాలుర జట్లు , 8 బాలికల జట్లు పాల్గొన్నాయి బాలికల విభాగం లో పెద్ద అంబర్ పెట్ కు చెందిన రాజశ్రీ విద్య మందిర్ పాఠశాల విద్యార్థులు గెలుపుండగా బాలుర విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతపట్ల విజేతలుగా నిలిచారు గెలిచిన వారికి పాఠశాల ఇన్చార్జి విశాఖ బహుమతులు అందజేశారుఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాల బాలికలకు ఉత్తమ అవార్డులు బహుకరించారు బాలుర విభాగంలో ఏకలవ్య అవార్డు చింతపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కార్తీక్ గెలుపొందగా బాలికల విభాగంలో జానకి అవార్డు పెద్ద అంబర్ పెట్ రాజశ్రీ విద్యా మందిర్ జక్కిరెడ్డి ప్రణతి దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన కోచ్ లు గోపి కిషోర్, నీలేష్, సాయిరాం, శేఖర్, శ్రీశైలం, లావణ్య, శ్రీకాంత్, ప్రకాష్, ప్రవీణ్, అనూష, జోష్నా గవర్నమెంట్ పిటి సాయి కృష్ణ తో పాటు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు



# సువర్ణ యంత్ర విగ్రహ ధ్వజ శిఖర,ధ్వజస్థంభ ప్రతిష్ట మహోత్సవం




సరూర్నగర్/నగర నిజం :స్వర్ణ పోచమ్మ ఎల్లమ్మ మల్లన్న దేవాలయ పోరంబోత్సవం 23 ఫిబ్రవరి ఉదయం ఏడు గంటల 55 నిమిషాలకు ఘనంగా నిర్వహించినారు. ఆలయ చైర్మన్ కప్పెర కృష్ణారావు, వైస్ చైర్మన్ సుందరగిరి విజయకుమార్, మాట్లాడుతూ సరూర్నగర్ చెరుకు తోట కాలనీలో పోచమ్మ బస్తి వద్ద నిర్మించబడుతున్న ఈ ఆలయం ఎంతో ప్రతిష్టాత్మకమైనదని కోరిన కోరికలు నెరవేరుతాయని అన్నారు. త్రిమూర్తుల దేవతలను విగ్రహ ప్రతిష్టపన న ఘనంగా నిర్వహించినారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి దేవతలను దర్శనం చేసుకుని దేవతలకు పండ్లు పలహారాలు ప్రసాదాలు ఇచ్చి ప్రజలకు అందించారు. దేశం రాష్ట్ర సుభిక్షంగా,ఉండాలని ఆ ముక్కోటి దేవతలను శరణం వేడుతూ అంతా మంచి జరగాలని ,ఆ ఎల్లమ్మ తల్లి దీవెనలు అందరిపై ఉండాలని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు.

# నూతన పదవి ప్రమాణ స్వీకారోత్సవం

**వాసవి క్లబ్,ఆధ్వర్యంలో చీఫ్ గెస్ట్ గంప నాగేశ్వరరావు.**
**వాసవి క్లబ్ కు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తాను.**
**నూతన అధ్యక్షునిగా సరాభు అంజిబాబు ప్రమాణ స్వీకారం.**




మనసురాబాద్ / నగర నిజం : వాసవి క్లబ్ మనసురాబాద్ సహారా ఎస్టేట్లో నూతన అధ్యక్షునిగా ప్రమాణస్వీకారం 11వ ,ఇన్స్టాలేషన్ షేర్మని కార్యక్రమం నిర్వహించారు. గంప నాగేశ్వరరావు మాట్లాడుతూ, మనసురాబాద్ వాసవి క్లబ్ సభ్యులకు ఇక్కడికి విచ్చేసిన వారికి సమాజంలో తల్లిదండ్రులు మంచి హిత బోధ చేసినచో వారి కుటుంబం బాగుపడుతుందని అదేవిధంగా వారి ఇల్లు చక్కదిద్దుకుంటే గ్రామం బాగుపడుతుందని అదే ధోరణిలో దేశం బాగుపడుతుందని ఇక్కడ ఉన్న వారందరూ కూడా వాసవి క్లబ్లో సభ్యులుగా చేరండి సమాజం గురించి ఆలోచన చేయండి. సంపాదనలో ఒక శాతం సమాజ సేవకు ఉపయోగించండి. అని,హితో బోధ చేశాడు. సభ అధ్యక్షులుగా మోరి శెట్టి సంతోష్ కుమార్ ,పలురు వక్తలు మాట్లాడుతూ, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చాలా గొప్పగా చేసుకోగలిగాం 1961లో 11 మందితో ప్రారంభోత్సవం జరిగింది. లక్ష మంది వరకు ఎదిగాం 32 జిల్లాల వాసవి క్లబ్ ,లను ఏర్పాటు చేశాం. మన భాగ్యనగరంలో మొదటగా స్థాపించాం. దేశం మొత్తం విస్తరించింది. 1500 కొత్త క్లబ్బులను క్లబ్లను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నాం. తెలంగాణ వ్యాప్తంగా 50 లక్షల జనాభా ఉన్నాం.ఎన్ఆర్ఐ క్లబ్బులను ఏర్పాటు చేయాలని వాసవి క్లబ్ ఆలోచన నూతన కమిటీ సెక్రటరీ గోపి, వైస్ ప్రెసిడెంట్ బండారి అశోక్ కుమార్, మర్యాల శ్రీనివాస్, రేపాల గోవిందు, మల్లికార్జున రావు,నరాల వెంకటేశం, విట్ట దూరయ్య,, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సైనికపురిలో అపోలో దంత వైద్యశాల ప్రారంభం




సికింద్రాబాద్, ఫిబ్రవరి 25/నగరనిజం : సైనికపురిలో నూతనంగా ఏర్పాటు చేసిన అపోలో దంత వైద్యశాలను ఉప్పల్ శాసనసభ్యుడు బండారు లక్ష్మా రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, వైద్య నిపుణులు హాజరై ప్రారంభోత్సవాన్ని మరింత విశిష్టంగా చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ఎస్. మల్లా రెడ్డి, భారతీయ జనతా పార్టీ నాయకులు, బిఎస్పి జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ, బోసుపల్లి ప్రతాప్, డాక్టర్ రాహుల్ రెడ్డి, డాక్టర్ చందన్ కుమార్, డాక్టర్ నర్సింహ గౌడ్ హాజరై, అభినందనలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ, ఈ దంత వైద్యశాల ద్వారా స్థానిక ప్రజలకు అత్యాధునిక దంత చికిత్స సేవలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. అత్యాధునిక వైద్య పరికరాలతో, అనుభవజ్ఞులైన వైద్యుల సహాయంతో ప్రజలకు మెరుగైన చికిత్స అందించేందుకు అపోలో దంత వైద్యశాల కట్టుబడి ఉందని నిర్వాహకులు వివరించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రతినిధులు, స్థానిక నాయకులు, వైద్య నిపుణులు ఈ వైద్యశాల అభివృద్ధికి తమ సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.స్థానిక ప్రజలు కొత్తగా ప్రారంభమైన ఈ దంత చికిత్స కేంద్రాన్ని హర్షిస్తూ, నాణ్యమైన వైద్య సేవలు అందుతాయనే విశ్వాసం వ్యక్తం చేశారు.





# నర్కూడ లో మిస్టరీగా మారిన సుదర్శన్ కుటుంబం అదృశ్యం

**● మొబైల్ ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి ఉండడంతో జాడ కనిపెట్టడానికి చెమటోడుస్తున్న పోలీసులు**

**● అప్పుల బాధతోనే సుదర్శన్ కుటుంబం ఊరు విడిచి వెళ్లిపోయి ఉంటారనే అనుమానాలు**



రాజేంద్రనగర్, ఫిబ్రవరి 24(నగరనిజం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని నర్కూడ లో దిద్యాల సుదర్శన్ కుటుంబం అదృశ్యం ఇంకా మిస్టరీ గానే మారింది. ఉన్నట్లుండి కుటుంబం మొత్తం అదృశ్యం కావడం.... వారి మొబైల్ ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి ఉండడం అనేక అనుమానాలకు తావిస్తోంది. మరోవైపు చేసిన అప్పులు తీర్చలేకనే సుదర్శన్ తన భార్యా పిల్లలతో ఊరు విడిచి వెళ్లిపోయినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు సాగిస్తున్నట్లు శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం లోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన దిద్యాల సుదర్శన్ తేజస్విని దంపతులకు జయవర్ధన్ (12), ఆదిత్య వర్ధన్ (10) అనే ఇద్దరు సంతానం ఉన్నారు. అయితే సొంత గ్రామాన్ని వదిలిపెట్టి మూడేళ్ల క్రితం శంషాబాద్ మండలానికి వలస వచ్చిన సుదర్శన్ దంపతులు నర్కూడ లో అద్దె గదిలో నివాసం ఉంటున్నారు. అయితే ఏం జరిగిందో ఏమో తెలియదు గానీ గత మూడు రోజుల క్రితం సుదర్శన్ తో పాటు అతని భార్య తేజస్విని (36), కుమారులు జయవర్ధన్ (12), ఆదిత్య వర్ధన్ (10) చెప్పా పెట్టకుండా ఊరు విడిచి వెళ్ళిపోయారు. అయితే వీరి మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉండడంతో కుటుంబ సభ్యులకు అనుమానం వచ్చి శంషాబాద్ మండలంలోని నర్కూడ కు వచ్చి వెతికారు. అయితే ఇంట్లో లేకపోవడం, పైగా మొబైల్ ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి ఉండడంతో సుదర్శన్ కుటుంబ సభ్యులు శంషాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే సుదర్శన్ కుటుంబం అదృశ్యానికి ఆర్థిక లావాదేవీలే ప్రధాన కారణంగా తెలుస్తోంది. తరచూ ఊర్లను మార్చే సుదర్శన్.... అక్కడ అందరితో కలివిడిగా తిరుగుతూ స్నేహం చేసుకోవడం అలవాటు. ఈ పరిచయాలను ఆసరాగా చేసుకొని అందిన కాడికి అప్పులు చేయడం అలవాటుగా మార్చుకున్నట్లు తెలుస్తోంది. అయితే చేసిన అప్పులు తీర్చలేక ముఖం చాటేయడం సుదర్శన్ కు అలవాటుగా మారినట్లు చెబుతున్నారు. ఈ క్రమంలోనే శంషాబాద్ మండలం లోని నర్కూడ లో సైతం పరిచయస్తుల వద్ద అప్పులు చేసినట్లు తెలిసింది.

**● ఇంటి ఓనర్ వద్ద మూడు లక్షలు అప్పు....?**

అప్పులు చేయడం అలవాటుగా మార్చుకున్న సుదర్శన్ తాను మూడేళ్లుగా అద్దెకు ఉంటున్న ఇంటి యజమానిని సైతం బురిడీ కొట్టించినట్లు తెలుస్తోంది. ఇంటి యజమానితో స్నేహాన్ని పెంచుకొని అతని వద్ద నుండి దాదాపు 3 లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో చేసిన అప్పులు తీర్చే మార్గం లేక భార్య పిల్లలతో ఇంటి నుండి వెళ్లిపోయినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**● ఫోన్లు స్విఛ్ఛాఫ్**

శంషాబాద్ మండలం లోని నర్కూడ గ్రామం నుండి కనిపించకుండా అదృశ్యమైన దిద్యాల సుదర్శన్ కుటుంబం లోని అందరి మొబైల్ ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి ఉన్నాయని శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి తెలిపారు. మొబైల్ ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి ఉండడంతో వారి లొకేషన్ ట్రేస్ చేయడం కష్టంగా మారిందని చెప్పారు. మరోవైపు సుదర్శన్ కుటుంబం అదృశ్యానికి గల కారణాలు ఏమిటి అన్నది వివిధ కోణాల్లో విచారణ జరుపుతున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి ప్రకటించారు. త్వరలోనే సుదర్శన్ కుటుంబం ఆచూకీ కనుక్కుంటామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.







Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
**RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE**